ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక   సామాన్యుడి అస్త్రం

Your Ad Here.

ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్ ) కొరకు సంప్రదించండి

EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

SUNDAY 21ST SEPTEMBER 2025  EDITOR : SHAIK YACOOB PASHA  PAGES : 12  VOLUME : 08  ISSUE : 175  COST : 3\- KHAMMAM, TELANGANA

ఆదివారం 21 సెప్టెంబర్ 2025  ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా  పేజీలు : 12  సంపుటి : 08  సంచిక : 175  వెల : రూ.3/-  ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## కాళేశ్వరం కెసిఆర్‌కు ఎటిఎం అన్నారు అలా అన్నవారే విచారణ చేటపట్టం లేదు

సిబిఐకి అప్పగించినా పట్టింపు లేని కేంద్రం
మరోమారు విమర్శలు గుప్పించిన మధుయాష్కీ



## భారీతీయుల నెత్తిన ట్రంప్
# మరో పిడుగు

-హెచ్-1బీ వీసాల రుసుము భారీగా పెంపు
-ఏటా లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ ఉత్తర్వులు
-వీసా కావాలన్నా..రెన్యువల్ చేసుకోవాలన్నా చెల్లించాల్సిందే
-నేటినుంచే అమల్లోకి వీసా పెంపు నిబంధనలు
-ట్రంప్ నిర్ణయాన్ని సమర్థించిన అమెరికా కామర్స్ సెక్రటరీ హోవర్డ్



**వాషింగ్టన్,సెప్టెంబర్20:**
అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ ఎన్నికైన నాటి నుంచి భారత్‌కు షాక్‌ల మీద షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. ఇప్పటికే భారీ పన్నులతో భారత ఎగుమతులను దెబ్బకొట్టిన ట్రంప్.. తాజాగా అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే భారతీయులకు గట్టి షాకిచ్చారు. హెచ్1బీ వీసా దరఖాస్తు రుసుమును భారీగా పెంచేశారు. హెచ్1బీ వీసా వార్షిక రుసుమును లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ కార్యనిర్వాహక ఉత్తర్వుపై శుక్రవారం సంతకం చేశారు. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం భారత్, చైనాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. ఈ ఉత్తర్వు ప్రకారం ఇకపై అమెరికా వేదికగా పని చేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకోవాలంటే ఇకపై ఏడాదికి లక్ష డాలర్లు చెల్లించాల్సిఉంటుంది. అమెరికాలో
హెచ్1బీ వీసాపై పని చేస్తున్న విదేశీ ఉద్యోగుల్లో దాదాపు 71 శాతం మంది భారతీయులే ఉంటారు. చైనీయులు 11.7 శాతం మంది ఉంటారు. అత్యంత నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణులను నియమించుకునే వీలు కల్పిస్తూ 1990లో

## వీసా రుసం పెంపుతో
# తీవ్ర నష్టం

అనేక టెక్ కంపెనీలు మూతపడే ప్రమాదం
తెలుగు రాష్ట్రాల టెక్కీలకు తీరని నష్టం
కేంద్రం చోద్యం చూస్తోందన్న శ్రీధర్ బాబు




**హైదరాబాద్,సెప్టెంబర్20:**
హెచ్-1బీ వీసా రుసుం పెంచుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెలువరించిన ఉత్తర్వుల వల్ల భారతీయ టెక్ కంపెనీలకు తీవ్రనష్టం వాటిల్లే అవకాశం ఉందని తెలంగాణ ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ముఖ్యంగా భారతీయ నిపుణలకు ఇదో ప్రమాదకరంగా పరిణమించ నుందన్నారు. సచివాలయంలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి ఏపీలోని సాఫ్ట్‌వేర్ ఉద్యోగులపై పెద్దఎత్తున ప్రభావం ఉంటుందని అన్నారు. . ట్రంప్ నిర్ణయంతో చిన్న సాఫ్ట్‌వేర్ కంపెనీలు మూసుకొని వెళ్లిపోవాల్సిందే. విదేశాల నుంచి వచ్చే రెమి-టె-న్స్ తగ్గితే భారత్ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడుతుంది. హెచ్1బీ వీసా పొందుతున్న

## ఐదేళ్లలో కోటిమంది మహిళలను
# కోటీశ్వరులను చేస్తాం



అందుకోసం వివిధ పథకాలు అమలు చేస్తున్నాం
ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణంతో భరోసా
వడ్డీ వ్యాపారుల వద్దకు వెళ్లే దుస్థితి లేదు
మహిళాశక్తి కార్యక్రమంలో డిప్యూటి సిఎం భట్టి

**హైదరాబాద్,సెప్టెంబర్20:**
మహిళలను కోటీశ్వరులను చేసేవిధంగా ప్రభుత్వ కార్యక్రమాలు ఉన్నాయని తెలంగాణ డిప్యూటి సిఎం భట్టివిక్రమార్క తెలిపారు. మహిళలు కోసం ఉచిత బస్సు సౌకర్యం కల్పించామన్నారు. హైదరాబాద్ లో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భట్టి విక్రమార్క హాజరయ్యారు. హైదరాబాద్‌లోని యూసుఫ్‌గూడ కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో జరిగిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలోమంత్రులు సీతక్క, వివేక్, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదేళ్లలో కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడం తమ లక్ష్యమని, మహిళలను ఇప్పటికే 150 ఆర్టిసి బస్సులకు యజమానులను చేశామని తెలియజేశారు. మరో 450 ఆర్టిసి బస్సులకు మహిళలను

## చీఫ్ జస్టిస్‌తో సిఎం
# రేవంత్ భేటీ

కోర్టు భవనాలు, మౌళిక వసతులపై చర్చ



## 12 కోట్ల విలువైన గంజాయి
# పట్టివేత



## విదేశాలపై ఆధారపడడమే
# పెద్ద తప్పు

అదే మనకు అతిపెద్ద శతృవు
విదేశాలపై ఎంతగా ఆధారపడితే అంతగా విఫలం అవుతాం
ట్రంప్ వీసా ఛార్జీలపై ప్రధాని మోడీ పరోక్ష హెచ్చరిక



గాంధీనగర్,సెప్టెంబర్20:
హెచ్ 1బీ వీసాలపై అమెరికా అధ్యక్షుడు లక్ష డాలర్ల దరఖాస్తు రుసుము విధించటంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ మేరకు శనివారం ట్రంప్ నిర్ణయంపై కీలక వ్యాఖ్యలు చేశారు. విదేశాలపై ఆధారపడటమే అన్నింటికన్నా పెద్ద శత్రువని మోదీ పేర్కొన్నారు. విదేశాలపై ఆధారపడొద్దని తాను ఎప్పటినుంచో చెబుతున్నానన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. 'మనమంతా కలిసి ఆ శత్రువును జయించాల్సిన అవసరం ఉంది. విదేశాలపై మనం ఎంతగా ఆధారపడితే మన దేశం అంతలా విఫలం అవుతుంది. మనమంతా కలిసి భారత్‌ను ప్రపంచంలోనే బలమైన ఆర్థిక వ్యవస్థలా మార్చాలి.

## కాంగ్రెస్‌లోకి వెళ్లే ఆలోచన లేదు

కొత్త పార్టీపైనా ఇప్పుడే
నిర్ణయం తీసుకోలే
మీడియా సమావేశంలో జాగృతి
అధ్యక్షురాలు కవిత



## నేటినుంచి బతుకమ్మ సంబరాలు



**హైదరాబాద్,సెప్టెంబర్20:**
తెలంగాణ ఆడబిడ్డలందరికీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధిస్తూ మహిళలు అత్యంత వైభవంగా నిర్వహించుకునే

## భారతీయుల నెత్తిన ట్రంప్

# మరో పిడుగు

హెచ్1బీ వీసాను తీసుకొచ్చారు. ఈ వీసాను ఉపయోగించుకుని ఎంతోమంది విదేశీ నిపుణులు అమెరికాలోకి ప్రవేశించారు. హెచ్1బీ వీసాదారులకు లాటరీ విధానం ఉంది. ఈ వీసా కోసం దరఖాస్తు చేసేందుకు ముందుగా సాధారణ ఛార్జీలు చెల్లించాలి. లాటరీలో ఎంపికైతే అదనపు ఛార్జీలు చెల్లించాలి. ఏడాదికి 85 వేల వీసాలను అమెరికా లాటరీ విధానం ద్వారా జారీ చేస్తుంది. సాధారణంగా కంపెనీలే ఉద్యోగుల హెచ్1బీ వీసా ఛార్జీలను చెల్లిస్తుంటాయి. అయితే ప్రస్తుతం ఆ ఫీజును భారీగా పెంచేయడంతో కంపెనీలు పెను భారాన్ని ఎదుర్కోక తప్పదు. అమెరికాలో ఉద్యోగం చేద్దామని కలలు కంటున్న భారతీయులకు నిజంగానే ఇది పిడుగులాంటి వార్త. దీంతో కొత్త హెచ్1బీ వీసా విధానం భారత్‌తో పాటు–, చైనాపై తీవ్ర ప్రభావం చూపనుంది. ప్రతి హెచ్–1బీ వీసాపై ఏటా లక్ష డాలర్లు రుసుం విధించినట్లు– యూఎస్ కామర్స్ సెక్రటరీ హోవార్డ్ లుట్నిక్ ప్రకటనలో పేర్కొన్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే అన్ని పెద్ద కంపెనీలకు వివరించినట్లు– తెలిపారు. మీరు ఎవరికైనా శిక్షణ ఇవ్వదలుచుకుంటే ఇటీవల మన దేశంలోని గొప్ప యూనివర్సిటీల నుంచి పట్టభద్రులైన మన వారికి ఇవ్వండి. అమెరికన్లకు ట్రైనింగ్ ఇవ్వండి. మన ఉద్యోగాలను కొల్లగొడుతున్న వారిని ఇతర దేశాల నుంచి తీసుకురావడం ఆపండని లుట్నిక్ మీడియా సమావేశంలో పేర్కొన్నారు. ఈ నిర్ణయానికి టెక్నాలజీ రంగం మద్దతు ఇస్తుందని ట్రంప్ పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో వారు చాలా సంతోషిస్తారని తెలిపారు. ట్రంప్ నిర్ణయంపై దిగ్గజ టెక్ కంపెనీలు అయిన యాపిల్, గూగుల్, మెటా ఇంతవరకు స్పందించలేదు. 1990లో అత్యంత నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణుల కోసం హెచ్–1బీ వీసా తీసుకొచ్చారు. హెచ్–1 బి వీసాలను మూడు నుంచి ఆరేళ్ల మధ్య కాలానికి మంజూరు చేస్తారు. దీంతో ఈ వీసాను ఉపయోగించుకొని ఎంతో మంది విదేశీ నిపుణులు అమెరికాలోకి ప్రవేశించి ఉన్నతోద్యోగాల్లో స్థిరపడ్డారు. మరోవైపు గోల్డ్‌కార్డును సైతం ట్రంప్ ప్రకటించారు. దీనికి 10 లక్షల డాలర్లుగా నిర్ణయించారు. దీని ద్వారా అమెరికాకు 100 బిలియన్ డాలర్లు సమకూరే అవకాశం ఉంది. పన్నుల తగ్గింపు, అభివృద్ధి ప్రాజెక్టులకు, రుణాల చెల్లింపులకు గోల్డ్‌కార్డు నిధులు వినియోగించనున్నట్లు ట్రంప్ తెలిపారు. ఈ సందర్భంగా అమెరికా కామర్స్ సెక్రటరీ హోవర్డ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. పనికిరాని వ్యక్తులు అమెరికా రావొద్దని, హెచ్1బి అప్లికేషన్ ఫీజు పెంచే సమయంలో ఘాటు– విమర్శలు చేశారు. ఐటి కంపెనీలు అమెరికన్లనే నియమించుకోవాలని, పనికి రాని వ్యక్తులను అమెరికాలోకి రావడాన్ని ఆపేయాల్సిందేనని హోవర్డ్ స్పష్టం చేశారు. హెచ్1బి వీసాలతో అమెరికా వెళ్లేది ఎక్కువగా భారతీయులే ఉండడంతో హోవర్డ్ వ్యాఖ్యలు వారినే అవమానించే విధంగా ఉన్నాయని నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## 12 కోట్ల విలువైన గంజాయి

# పట్టివేత

హైదరాబాద్,సెప్టెంబర్20:రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా ఖరీదైన హైడ్రోపోనిక్ గంజాయి పట్టుబడింది. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటలిజెన్స్ అధికారులు నిర్వహించిన సోదాల్లో మొత్తం 12 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. దుబాయ్ నుండి భారత్‌కు వచ్చిన ఒక మహిళా ప్రయాణికురాలుపై అధికారులు అనుమానం వ్యక్తం చేసి తనిఖీలు నిర్వహించారు. చెక్‌ఇన్ లగేజీని పరిశీలించగా 6 కిలోల హైడ్రోపోనిక్ గంజాయి ఉన్నట్లు– గుర్తించారు. ఆ మహిళకు సంబంధించిన మిస్సింగ్ లగేజీలో కూడా మరో 6 కిలోల గంజాయి బయటపడింది. ఇలా మొత్తంగా 12 కిలోల హైడ్రోపోనిక్ గంజాయి పట్టుబడింది. ఈ గంజాయికి అంతర్జాతీయ మార్కెట్‌లో సుమారు 12 కోట్లు– విలువ ఉంటు–ందని అధికారులు అంచనా వేస్తున్నారు. మహిళా ప్రయాణికురాలిని అరెస్ట్ చేసిన పోలీసులు, మత్తుపదార్థాల అక్రమ రవాణాకు సంబంధించి కేసు నమోదు చేశారు.

# ఐదేళ్లలో కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం



యజమానులను చేయబోతున్నామని, మహిళలు ఇక వడ్డీవ్యాపారుల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణం కోసం ప్రభుత్వం ఇప్పటి వరకు రూ. 7,422 కోట్లు– చెల్లించిందని, 96 లక్షల కుటు–ంబాలకు సన్నబియ్యం అందించామని అన్నారు. 41 వేల రేషన్ కార్డులు ఇచ్చామని, వడ్డీలేని రుణాలతో మహిళలు వ్యాపారాలు చేయాలని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మహిళలు మహారాణులుగా ఉండాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి సీతక్క అన్నారు. గతంలో డబ్బుల కోసం మగవారిపై ఆధారపడే పరిస్థితి ఉండేది. మహిళలు ఆర్థికంగా బలపడేలా ప్రభుత్వం ప్రత్యేక పథకాలు తీసుకువచ్చింది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వచ్చాక మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. మహిళలకు కుట్టుమిషన్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌లు ఏర్పాటు– చేశాం. గ్రామీణ ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ మహిళా సంఘాలకు అప్పగించాం. సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు పెద్దపీట వేశారు. ఉచిత బస్సు సౌకర్యం అందిస్తుంటే.. భారత రాష్ట్ర సమితి ఈ పథకాన్ని అగౌరవపరుస్తూ మహిళలపై విమర్శలు చేస్తోందని మంత్రి సీతక్క అన్నారు. మహిళల సంక్షేమం, సాధికారత పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. సీఎం

రేవంత్ రెడ్డి నేతృత్వంలో, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, వివేక్‌ల సహకారంతో తెలంగాణ మహిళల అభ్యున్నతికి అనేక పథకాలు అమలు చేస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల సంక్షేమాన్ని కోరే పార్టీ. ఇందిరమ్మ కాలంలోనే మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశారు. ఉక్కుమహిళగా నిలిచిన ఇందిరా గాంధీ, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మ – ఇద్దరూ మహిళల సాధికారతకు ప్రతీకలని అన్నారు.గతంలోనే కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో మహిళా సంఘాలు ఏర్పడ్డాయి. నేడు ప్రతి ఏడాది 25 వేల కోట్ల బ్యాంకు రుణాలు మహిళలకు ఇస్తున్నాం. ఆ రుణాలతో మహిళలు పెట్రోల్ బంకులు, శక్తి క్యాంటీ–న్లు, సోలార్ ప్లాంట్లు– ఏర్పాటు– చేస్తున్నారు. మహిళల ద్వారా నడిచే వ్యాపారాలు కోట్లలో ఆదాయాన్ని రాబడుతున్నాయని సీతక్క వివరించారు. నారాయణపేట మహిళా సంఘం ఆరు నెలల్లోనే 13.80 లక్షల ఆదాయం సంపాదించిందని చెప్పారు. హైదరాబాద్ నగరంలో 35 ఇంద్ర మహిళా శక్తి క్యాంటీన్లు మహిళల ద్వారానే నడుస్తున్నాయని తెలిపారు. అంతేకాకుండా.. ఉచిత బస్సు ప్రయాణమే కాకుండా మహిళా సంఘాలను ఆర్టీసీ అద్దె బస్సుల యజమానులుగా చేస్తున్నాం. ప్రభుత్వ పాఠశాల యూనిఫామ్‌లు కూడా మహిళా సంఘాల ద్వారానే కుట్టిస్తున్నారు. దీంతో వారికి ఏటా 30 కోట్ల ఆదాయం వస్తోంది. మహిళా సంఘ సభ్యుల కోసం 10 లక్షల ప్రమాద బీమా, రెండు లక్షల లోన్ బీమా కల్పించాం. ఇప్పటి వరకు 40 కోట్ల ఇన్సూరెన్స్ డబ్బులు చెల్లించాం అని వివరించారు. బీఆర్ఎస్ మహిళలతో దుర్మార్గంగా వ్యవహరించింది. మహిళల 1,800 కోట్ల పొదుపు డబ్బులను కూడా మింగేసింది. నాసిరకం బతుకమ్మ చీరలు ఇచ్చి మహిళలను అవమానపరిచిందన్నారు. ఇప్పుడు ఉచిత బస్సు ప్రయాణం పై తప్పుడు వీడియోలు సృష్టించి మోసం చేయాలని చూస్తోంది. బతుకమ్మ పండుగను రాజకీయాలతో కలుషితం చేస్తోంది. మహిళలు ఇకపై మోసపోవద్దని ఆమె పిలుపునిచ్చారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలని సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రతి మహిళా సంఘం ద్వారా వడ్డీ లేని రుణాలు అందిస్తూ ఆర్థికంగా నిలబెడతాం. మహిళలు బలంగా ఉంటే కుటుంబం బలంగా ఉంటుంది, దేశం బలంగా ఉంటుంది. కాబట్టి మహిళలందరూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దీవించాలని సీతక్క అన్నారు.

## విదేశాలపై ఆధారపడడమే

# పెద్ద తప్పు

ఇతరులతో కలిసి నడుద్దాం కానీ, ఆత్మాభిమానంతో బతుకుదాం. 140 కోట్ల మంది భవిష్యత్తును ఇతర దేశాల మీద వదిలేయబోం అని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ శనివారం గుజరాత్‌లో పర్యటించారు. ఈసందర్భంగా అక్కడ నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరని, కానీ.. విదేశాలపై ఆధారపడటమే మన ప్రధాన శత్రువు అని వ్యాఖ్యానించారు. హెచ్–1బీ వీసాల దరఖాస్తు రుసుమును అమెరికా లక్ష డాలర్లకు పెంచుతున్నట్లు– ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో మోదీ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. నేడు భారత్ విశ్వబంధు స్ఫూర్తితో ముందుకుసాగుతోంది. ప్రపంచంలో మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరు. మన అతిపెద్ద శత్రువు ఇతరదేశాలపై ఆధారపడటమే. దీన్ని మనం ఓడించాలి. విదేశాలపై ఎక్కువగా ఆధారపడితే.. దేశ అభివృద్ధి విఫలమవుతుంది. ప్రపంచ శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం అత్యధిక జనాభా కలిగిన దేశం ఆత్మనిర్భర్‌గా మారాలి. ఇతరులపై ఆధారపడితే మన ఆత్మగౌరవం దెబ్బతింటుంది. భారతదేశ అభివృద్ధిని, భావితరాలను పణంగా పెట్టలేం' అని మోదీ పేర్కొన్నారు. ఈసందర్భంగా దేశం భరించాల్సిన నష్టాల్లో షిప్పింగ్ రంగం ఒకటని మోదీ పేర్కొన్నారు. 50 ఏళ్ల క్రితం మన దేశంలో తయారుచేసిన నౌకలనే మనం ఉపయోగించుకొనేవాళ్లమన్నారు. కానీ, కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన తరువాత ఆ రంగం పూర్తిగా నాశనమైందని ఆరోపించారు. వారి ప్రభుత్వ హయాంలో స్వదేశం లో నౌకల తయారీపై దృష్టిపెట్టకుండా విదేశీ నౌకలకు అద్దెలు చెల్లించేందుకే ప్రాధాన్యం ఇచ్చారని విమర్శించారు. అందువల్లే ఇప్పటికీ మన వాణిజ్యంలో 90 శాతం విదేశీ నౌకల పైనే ఆధారపడుతున్నా మన్నారు. ఇందుకుగాను మనం ఏటా రూ.6 లక్షల కోట్లు చెల్లిస్తున్నామని వెల్లడించారు. ఇది దేశ రక్షణ బడ్జెట్ కంటే ఎక్కువన్నారు. దీనికి ముందు భావ్‌నగర్‌లో రూ.34,200 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను మోదీ ప్రారంభించారు.

## వీసా రుసుం పెంపుతో తీవ్ర నష్టం

వారిలో టెక్ సంబంధిత ఉద్యోగులే అధికం అని శ్రీధర్‌బాబు అన్నారు.ఇప్పటికే 50 శాతం టారిఫ్‌లతో ట్రంప్ సర్కారు భారత్‌కు తీవ్ర నష్టం చేస్తోంది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందన్నారు. దౌత్యపరంగా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. అన్ని టెక్ కంపెనీలకు నష్టం వాటిల్లేలా, మెరుగైన ఉద్యోగాలు పొందాలనుకునే వారి ఆశలపై నీళ్లు చల్లేలా ట్రంప్ ఉత్తర్వులు ఉన్నాయి. అమెరికా ప్రభుత్వంతో చర్చలు జరపడంలో కేంద్రంలోని భాజపా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. . దేశంలోని రాష్ట్రాలతో సంబంధాల్లోనూ మోదీ సర్కారు పూర్తిగా విఫలమైంది. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల విషయంలో ప్రధాని మోదీ వైఖరి సరిగా లేదు.అమెరికాలోని టెక్ కంపెనీలు కూడా ట్రంప్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాయి. ట్రంప్ నిర్ణయంపై కేంద్రం నుంచి దౌత్య చర్యలు లేవన్నారు.

## కాళేశ్వరం కెసిఆర్‌కు ఎటిఎం అన్నారు అలా అన్నవారే విచారణ చేటపట్టం లేదు

హైదరాబాద్,సెప్టెంబర్20: కాళేశ్వరంపై కాంగ్రెస్ సీనియర్ నేత మధు యాష్కీ మరోమారు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ కుటుంబానికి 'ఏటీఎం'గా ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా అభివర్ణించారని గుర్తుచేశారు. అయితే, రాష్ట్ర ప్రభుత్వం సీబీఐ విచారణకు ఆదేశించినా ఇప్పటికీ విచారణ ప్రారంభం కాలేదని ఆయన ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీలు ఉన్న చోట సీబీఐ, ఈడీలు వచ్చేవి. కానీ ఇక్కడ కేసీఆర్‌పై అసెంబ్లీలో విచారణకు ఆదేశించినా కేంద్రం ఎందుకు ముందుకు రావడం లేదని మధు యాష్కీ ప్రశ్నించారు. దీంతో బీజేపీ–బీఆర్ఎస్ మైత్రి బయటపడిందని ఆయన వ్యాఖ్యానించారు. తొమ్మిదేళ్ల తర్వాత కవితకు కాళేశ్వరం గుర్తుకు వచ్చిందని, జైలుకు పోయి వచ్చిన ఆమె నీతులు చెప్పడం, అవినీతిపై మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. పదేళ్లు బడుగులను దోచిన కవిత... ఇప్పుడు బీసీల గురించి మాట్లాడటం ఏంటి?' అని యాష్కీ ప్రశ్నించారు. కవిత వ్యవహారం చూస్తుంటే కేసీఆర్ రచించిన నాటకం నుండి బయటకు వస్తున్నట్టు– ఉందని, కేసీఆర్ రచించిన 'కవిత'లో కవిత ఓ భాగమని ఆయన వ్యంగ్యంగా అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓపెన్‌గానే ఉంటారని, తప్పితే వెనకాల ఉండి చేయడం ఆయనకు అలవాటు– లేదని చెప్పారు. కవిత వెనకాల సీఎం ఉన్నాడనేది చవకబారు ప్రచారమేనని ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల ఎన్నికలు కాంగ్రెస్‌కు అనుకూలంగానే ఉంటాయని యాష్కీ ధీమా వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడిపోతే ఏం చెప్పాలి అనే దానికోసం కేసీఆర్ కుటుంబం డ్రామా చేస్తుందా అని ప్రశ్నించారు. కవితపై నేరుగా ఆరోపణలు చేస్తూ, హిమాయత్‌నగర్‌లో ఉన్న విమలక్క ఆఫీస్‌ను ఖాళీ చేయించిందని, ఎక్కడా రెంట్ ఇవ్వకుండా చేసిందని ఆరోపించారు. కవితకు పోటీ–గా బతుకమ్మ పెట్టిందని కక్ష సాధించిందని,

అలాంటి కవిత ఇప్పుడు బలహీన వర్గాల గురించి మాట్లాడుతుందని విమర్శించారు. ఎంపీగా ఉన్నప్పుడు స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో డబ్బులు దండుకున్నదని, 10 మందికి శిక్షణ ఇచ్చి 100 మంది డబ్బులు దోచుకుందని యాష్కీ ఆరోపించారు. రైతుల కుటు–ంబాలను ఆదుకుంటాం అని డబ్బులు వసూలు చేసి వెనకేసుకుందని, హీరో నాగార్జున లాంటి వాళ్ల నుండి కూడా డబ్బులు వసూలు చేసి రైతులకు ఇస్తా అన్నదని చెప్పారు. భవిష్యత్ రాజకీయాలపై మాట్లాడుతూ... ఎన్‌డీఏ వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రాదని యాష్కీ అంచనా వేశారు. కాంగ్రెస్‌ను అడ్డుకోవడం కోసం కేసీఆర్‌ను రక్షించే కుట్రను బీజేపీ చేస్తుందని, అందుకే సీబీఐ విచారణను ఆలస్యం చేస్తుందని ఆరోపించారు. విచారణ చేసి కూడా కేసీఆర్ నిర్దోషి అని చెప్పే ప్రయత్నం కూడా జరగొచ్చని ఆయన హెచ్చరించారు. కేటీ–ఆర్‌పై కూడా విమర్శలు గుప్పించిన యాష్కీ.. కేటీఆర్... సీఎం రమేష్‌ను కలవలేదని చెప్పలేదు. చర్చ చేయలేదని కూడా చెప్పడం లేదని అన్నారు.

## నేటినుంచి బతుకమ్మ సంబరాలు

గొప్ప పండుగ బతుకమ్మ అని ఉద్ఘాటించారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయలకు ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ఆడపడుచులందరూ కలిసి సంతోషంగా చేసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. తెలంగాణ సామూహిక జీవన విధానానికి, కష్టసుఖాలను కలిసి పంచుకునే ప్రజల ఐక్యతకు

ఈ పండుగ నిదర్శనమని పేర్కొన్నారు. ఎంగిలిపూల బతుకమ్మ నుంచి సద్దుల బతుకమ్మ వరకూ తొమ్మిది రోజుల పాటు– ఆట పాటలతో అందరూ వైభవంగా ఈ పండుగను జరుపుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, అందరూ ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలని గౌరమ్మను సీఎం రేవంత్‌రెడ్డి ప్రార్థించారు తెలంగాణ అస్తిత్వానికీ, సాంస్కృతిక జీవనానికి బతుకమ్మ తరతరాల ప్రతీకగా నిలిచిందని, పూలను దేవతగా కొలిచేదే బతుకమ్మ పండుగ అని ఉద్ఘాటించారు. ప్రపంచ సంస్కృతీ సాంప్రదాయాల్లో తెలంగాణ ప్రత్యేకతను చాటుతోందని తెలిపారు. ఎంగిలి పూలతో ప్రారంభమై సద్దులతో ముగిసే తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ, పల్లెలు పట్టణాలో.. మహిళలు పిల్లా పాపలతో ప్రత్యేక సాంస్కృతిక సందడి నెలకొంటుందని చెప్పుకొచ్చారు. తెలంగాణ అస్తిత్వ ఆకాంక్షలకు బతుకమ్మ ప్రధాన సాంస్కృతిక వేదికగా నిలిచిందని గుర్తు చేసుకున్నారు.

## చీఫ్ జస్టిస్‌తో సిఎం రేవంత్ భేటీ

హైదరాబాద్,సెప్టెంబర్20: తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ– అయ్యారు. ఎసిఆర్ హెచ్‌ఆర్‌డిలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ వి శేషాద్రి, లా సెక్రటరీ పాపి రెడ్డి, జస్టిస్ పి. సామ్ కోశీ, జస్టిస్ అభినంద్ కుమార్ షావిలి, ఇతర ఉన్నతాధికారులు. రాష్ట్రంలో న్యాయవ్యవస్థకు సంబంధించి మౌలిక వసతుల కల్పన, సిబ్బంది నియామకం అంశాలపై చర్చించారు. వివిధ జిల్లాల్లో కోర్టు భవనాల నిర్మాణం తదితర అంశాలు చర్చకు వచ్చాయి. కొత్త జిల్లాల్లో అవసరమైన చోట కోర్టు భవనాలు, మౌలిక వసతులను కల్పించడంతో పాటు– సిబ్బంది నియామకం చేపట్టాలని హైకోర్టు సీజే ప్రభుత్వానికి సూచించారు.


# కాంగ్రెస్‌లోకి వెళ్లే ఆలోచన లేదు

హైదరాబాద్,సెప్టెంబర్20: సుప్రీం కోర్టు స్టే ఉన్నప్పటికీ ఆల్మట్టి ఆనకట్ట ఎత్తు పెంచేందుకు కర్ణాటక సిద్ధమైందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తెలిపారు. ఆల్మట్టిపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సుప్రీంకోర్టుకు వెళ్లాలని అన్నారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడుతూ..ప్రభుత్వం వెళ్లకుంటే జాగృతి తరఫున సుప్రీంకోర్టును ఆశ్రయిస్తానని, మహారాష్ట్ర ఇప్పటికే స్పందించి కోర్టును ఆశ్రయిస్తామని ప్రకటించిందని తెలియజేశారు. ఆల్మట్టి ఎత్తు పెంచితే కృష్ణాలో క్రికెట్ ఆడుకోవడం తప్ప ఏమీ ఉండదని రేవంత్ ప్రభుత్వానికి చురకలంటించారు. పదేళ్లలో ఆర్డిఎస్ తుమ్మిళ్ల, పాలమూరు– రంగారెడ్డి పూర్తి చేసుకోలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి కూడా కృష్ణా –ట్రైబ్యునల్ విచారణకు వెళ్లాలని సూచించారు. బిఆర్ఎస్ పార్టీ, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు, సంతోష్ సోషల్ మీడియా తన పైనే దాడి చేస్తున్నాయని, సోషల్ మీడియాలో తనపై దాడిని ప్రజలు గమనిస్తున్నారని కవిత పేర్కొన్నారు. బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోతే నిరసనలు తెలుపుతామని, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశానని..ఆమోదించాలని ఛైర్మన్ ను కోరానని చెప్పారు. ఫోన్ ద్వారా కూడా తన రాజీనామాను తెలియచేశానని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్ని పార్టీలు ఉంటే అంత మంచిదని, ప్రజాస్వామ్యంలో కొత్త పార్టీలు వస్తే స్వాగతిస్తామని చెప్పారు. తనతండ్రి పార్టీ పెట్టేప్పుడు కూడా అనేకందిని సంప్రదించారని, తానూ అదే చేస్తున్నానని అన్నారు. తండ్రి పార్టీ నుంచి బహిష్కరణకు గురైన కూతురిని తానేనని అన్నారు. ఆదివారం చింతమడకలో జరిగే బతుకమ్మ వేడుకల్లో పాల్గొంటానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ లోకి వెళ్లాలన్న ఆలోచన తనకు లేదని, కాంగ్రెస్ పెద్దలు ఎవరూ నన్ను తనను సంప్రదించలేదని అన్నారు. సిఎంరేవంత్ రెడ్డి ఎందుకలా అంటున్నారో తెలియదని.. భయపడుతున్నా రేమో? నని ఎద్దేవా చేశారు. నిజానికి వెళితేగిలితే రేవంత్ బయటకు వెళతారేమోనని అన్నారు. కాళేశ్వరం అంశంలో తప్పు మాజీ మంత్రి హరీష్ రావుపై తనకు వేరే కోపం లేదని, ఇరిగేషన్ పై 2016 లోనే బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసింట్ కెటిఆర్ కు సూచించానని అన్నారు. నేరుగా సిఎంకే ఫైళ్లు వెళ్తున్నాయని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసింట్ కెటిఆర్ కు చెప్పానని తెలిపారు. కిందిస్థాయి కమిటి పరిశీలన, ఆమోదం లేకుండానే సిఎంకు ఫైళ్లు వెళ్లాయని, జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ నివేదిక చూస్తే అవన్నీ అర్థమవుతాయని అన్నారు. రాజకీయాల్లోఎవరూ స్పేస్ ఇవ్వరు.. తొక్కుకుంటూ వెళ్లాల్సిందేనని కవిత హెచ్చరించారు.

## వీసా ధరలు విపరీతంగా పెంపు

### మోడీకి ట్రంప్ రిటర్న్ గిఫ్ట్

### కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ఎద్దేవా



న్యూఢిల్లీ,సెప్టెంబర్20: హెచ్ –1 బి వీసా దరఖాస్తుల వార్షిక రుసుము లక్ష డాలర్లకు విధించాలనే అమెరికా నిర్ణయాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా విమర్శించారు. ఇది మోడీ ఇటీవల జరుపుకున్న పుట్టినరోజు సందర్భంగా ట్రంప్ ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్ అని ఖర్గే అభివర్ణించారు. 'మీరందుకున్న రిటర్న్ గిఫ్ట్‌లతో భారతీయులు బాధపడుతున్నారు. మీ అబ్కి బార్ ట్రంప్ సర్కార్ ప్రభుత్వం నుండి ట్రంప్ ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్. హెచ్ 1– బి వీసా లక్ష డాలర్ల పెంపు వల్ల భారతీయ టెక్ కార్మికులను తీవ్రంగా దెబ్బతీసింది. అమెరికాలో హెచ్ –1బి వీసా హోల్డర్లలో 70 శాతం మంది భారతీయులే' అని ఖర్గే శనివారం తన ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. భారత జాతీయ ప్రయోజనాలే అత్యున్నతమైనవి. బేర్ హగ్స్, హలో నినాదాలు, మోడీ.. మోడీ అని జపించేలా చేయడం విదేశాంగ విధానం కాదు. విదేశాంగ విధానం అంటే.. మన జాతీయ ప్రయోజనాలను కాపాడడం. భారతదేశాన్ని మొదటి స్థానంలో ఉంచడం. జ్ఞానం, సమతుల్యతతో స్నేహాలను నడిపించడం. దీనిని మన దీర్ఘకాలిక స్థితిని దెబ్బతీసే ప్రమాదం ఉన్న ఉపరితల ధైర్యసాహసాలకు తగ్గించలేము' అని ఖర్గే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. పెహల్గామ్ దాడి సందర్భంగా భారత్ తలపెట్టిన ఆపరేషన్ సింధూర్ సమయంలో.. భారత్ – పాకిస్తాన్‌ల మధ్య యుద్ధాన్ని తానే ఆపినట్లు– ట్రంప్ పదేపదే చెబుతున్నారు. భారత్ ఎగుమతులపై 50 శాతం సుంకాలు విధించారు. దీంతో దాదాపు పది రంగాల్లో భారత్ 2.17 లక్షల కోట్ల డాలర్లు నష్టపోయినట్లు– అంచనా వేయబడిందని ఖర్గే పోస్టులో పేర్కొన్నారు. భారతీయ అవుట్‌సోర్సింగ్‌ను లక్ష్యంగా చేసుకుని చాబహార్ పోర్టు మినహాయింపు ఎత్తివేయడతో మన వ్యూహాత్మక ప్రయోజనాలకు నష్టం వాటిల్లింది. భారతీయ వస్తువులపై వందశాతం సుంకం విధించాలని ఇయు ఇచ్చిన పిలుపు కూడా అంతే అని ఖర్గే తీవ్రస్థాయిలో విమర్శించారు.

## నేడు సూర్యగ్రహణం

### భారత్‌లో కనిపించని ప్రభావం

హైదరాబాద్,సెప్టెంబర్20:సూర్యగ్రహణాలు ఎల్లప్పుడూ అమావాస్య రోజులలోనే సంభవిస్తాయి, కానీ ఈసారి అది సర్వ పిత్రు అమావాస్య నాడు సంభవిస్తుంది. జ్యోతిషశాస్త్రం ప్రకారం, సూర్యగ్రహణానికి 12 గంటల ముందు సూతక కాలం ప్రారంభమవుతుంది. ఈ సంవత్సరం రెండవ మరియు చివరి సూర్యగ్రహణం సెప్టెంబర్ 21 ఆదివారం నాడు సంభవిస్తుంది. ఇది పాక్షిక సూర్యగ్రహణం, గ్రహణానికి కొద్దిసేపటి ముందు సూతక కాలం ప్రారంభమవుతుంది. సూతక కాలంలో ఎటువంటి శు భ కార్యాలు

చేయకూడదు. సూతక కాలంలో గర్భిణీ స్త్రీలు, పిల్లలు,వృద్ధులు ముఖ్యంగా జాగ్రత్తగా ఉండాలి. సూర్యగ్రహణాలు గర్భిణీ స్త్రీలను ప్రభావితం చేస్తాయి, ఇది వారి పిల్లలపై ప్రతికూల ప్రభావాలను చూపుతుంది. ఆదివారం సర్వ పిత్రు అమావాస్య రోజున సూర్యగ్రహణం రాత్రి 10:59 గంటలకు ప్రారంభ మవుతుంది. సూర్యగ్రహణం శిఖరం ఉదయం 01:11 గంటలకు సంభవిస్తుంది. సెప్టెంబర్ 22న ఉదయం 03:23 గంటలకు గ్రహణం ముగుస్తుంది. ఆ రోజు నుండి శరత్ నవరాత్రి కూడా ప్రారంభ మవుతుంది. సూర్యగ్రహణం సూతక కాలం అది ప్రారంభమయ్యే 12 గంటల ముందు ప్రారంభమవుతుంది. దీని ఆధారంగా ఈ సూర్యగ్రహణం సూతక కాలం భారత ప్రామాణిక సమయం ప్రకారం సెప్టెంబర్ 21న ఉదయం 10:59 గంటలకు ప్రారంభం కావాలి. సూర్యగ్రహణం పూర్తి కావడంతో సూతక కాలం ముగుస్తుంది.

ఈ సంవత్సరంలో ఇదే చివరి సూర్యగ్రహణం. కానీ, ఇది భారతదేశంలో కనిపించదు. ఫలితంగా దీని సూతక సమయం మన దేశంలో చెల్లదు. కాబట్టి, ఈ సూర్యగ్రహణం ప్రభావం ఇక్కడ ఉండదని అంటున్నారు.

అయితే, హిందూ శాస్త్రాల ప్రకారం ఈ గ్రహణాలను అశుభకరంగా భావిస్తారు. ఈ క్రమంలో, ఈ ఏడాదిలో రెండో పాక్షిక సూర్యగ్రహణం సెప్టెంబర్ 21 రాబోతుంది. కాగా, ఈ గ్రహణం ఎఫెక్ట్ భారత్‌లో ఉండదని సమాచారం. అందువల్ల మన దేశంలో సూతక కాలం వర్తించదు. చంద్రుడు సూర్యుడిని పాక్షికంగా కప్పేయడంతో సూర్యకాంతి కొంతమేర తగ్గుతుంది. 2027 ఆగస్టు 2వ తేదీన సంభవించే సూర్యగ్రహణం ఈ దశాబ్దంలోనే అతి పెద్దది అని చెప్పాలి. ఆ తర్వాత 2114వ ఏడాదిలో ఇలాంటి గ్రహణం సంభవించే

ఛాన్స్ ఉంది. కాగా, రేపు ఏర్పడే ఈ పాక్షిక సూర్యగ్రహణం ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, అట్లాంటిక్ మహాసముద్రం, అంటార్కిటికా, పసిఫిక్ మహాసముద్రం వంటి ప్రాంతాల్లోనే కనిపిస్తుంది. సూర్యుడి నుంచి వెలువడే యూవీ కిరణాలు కళ్లకు హానికరం.. కాబట్టి ఈ గ్రహణాన్ని నేరుగా చూడొద్దని నిపుణులు సూచిస్తున్నారు. గ్రహణ సమయంలో గర్భిణీ స్త్రీలు ఇంట్లోనే ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.. ఈ సమయంలో ఆధ్యాత్మిక చింతన చేయడం మంచిదని జ్యోతిష్ట పండితులు తెలియజేస్తున్నారు.



# పిట్ట ఎల్లయ్యపల్లి పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ సంబరాలు





**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 20(అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్య పల్లె గ్రామం ప్రభుత్వ పాఠశాలలో శనివారం ముందస్తుగా బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాజా మాజీ సర్పంచ్ పిట్టల సరిత రవికుమార్ హాజరయ్యారు ఈ సందర్భంగా బతుకమ్మలను పేర్చి ఆటపాట పాడి ఘనంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించుకున్నారు

అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందం

తాజా మాజీ సర్పంచ్ పిట్టల సరితా రవికుమార్ కు శాలువలతో ఘనంగా సన్మానం చేశారు అదేవిధంగా మండల స్థాయిలో ఉత్తమ టీచర్ అవార్డు అందుకున్న సుమలతను పిట్టల సరితా రవికుమార్ శాలువతో ఘనంగా సన్మానం చేసి అభినందించారు ఈ సందర్భంగా పిట్టల రవికుమార్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి సాయ శక్తుల కృషి చేశానని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహకారంతో 4 లక్షల 50 వేల నిధులతో పాఠశాల చుట్టూ పడారి గోడ నిర్మాణం చేపట్టడం జరిగిందని అదేవిధంగా ఇంకా గ్రామంలో మౌలిక వసతుల కోసం తప్పకుండా ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి చేసేందుకు నా వంతు కృషి చేస్తానని పాఠశాల. వసతులకు చర్యలు తీసుకుంటానని అన్నారు అనంతరం పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు

ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సంతోష్ ఉపాధ్యాయురాలు సుమలత మరియు రాయుళ్ల సుష్మ అంగన్వాడీ టీచర్ మరియు ఆయా మౌనిక. తో పాటు వీణ శ్రీలత శ్రీవిద్య శ్రీలక్ష్మి మధుర అమ్మ కనకమ్మ రాధ లక్ష్మి తోపాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# యువత మత్తుకు... బానిసలవోద్దు..

## భద్రాచలం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ శివనాయక్






భద్రాద్రి కొత్తగూడెం/చర్ల సెప్టెంబర్ 20/ అక్షరం న్యూస్/ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణ యందు చర్ల మండల యూత్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వల్ల దుష్ప్రభావాలపై యువతకు అవగాహన కలిగించడం కోసం సమాజం విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం అనే అంశంపై మండలంలోని ఎనిమిది నుంచి పది తరగతుల విద్యార్థిని విద్యార్థులకు మరియు ఇంటర్మీడియట్ విద్యార్థినీ విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాచలం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ వి శివనాయక్ విచ్చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేడు యువత మత్తుకు బానిసలై బంగారు భవిష్యత్ ను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. చర్ల మండలం ఛత్తీస్ ఘడ్ రాష్ట్రానికి సరిహద్దున ఉన్నందున పిల్లలు డ్రగ్స్ కు అలవాటు పడి వారి జీవితం నాశనం చేసుకుంటున్నారని అన్నారు. పిల్లలు మాదకద్రవ్యాల మత్తుకు చిత్తవుతూ కన్నవారి కలల సౌదాలను కొల్లగొడుతున్నారు. విద్యార్థులు మాదకద్రవ్యాల జోలికి వెళ్లకుండా జీవిత లక్ష్యం వైపు పయనించి బంగారు భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవడానికి ఈ అవగాహనా సదస్సు ఎంతగానో తోడ్పడుతుందని ఆయన అన్నారు. డ్రగ్స్ కు నో చెప్పండి బంగారు భవిష్యత్తుకు సోపానాలు నిర్మించుకోండి అంటూ యువతకు పిలుపునిచ్చారు.

### మొబైల్ వద్దు... పుస్తకాలు ముద్దు... సిఐ రాజు వర్మ




యువత నేడు సోషల్ మీడియా కి ఆకర్షితులై నిండు నూరేళ్ల జీవితాన్ని ఆగం చేసుకుంటున్నారని సీఐ రాజు వర్మ అన్నారు. మొబైల్ ను వదిలి పుస్తకాల చేత పట్టి ఈ వయసులో ఏదైతే మంచి నిర్ణయం తీసుకుంటారో అదే మీ జీవితాన్ని నిలబెడుతుందని అన్నారు. విద్యార్థుల జీవితాలను నిర్ణయించేది ఇద్దరు ఒకరు తల్లిదండ్రులు మరొకరు ఉపాధ్యాయులు. తల్లిదండ్రులు కానీ ఉపాధ్యాయులు గాని విద్యార్థుల తప్పులను సరిదిద్ది సన్మార్గంలో పెట్టినట్లయితే ఆ విద్యార్థి జీవితంలో ఒక మంచి పొజిషన్ లో ఉండి ఆ ఉపాధ్యాయుడిని జీవితాంతం గుర్తుపెట్టుకుంటాడు. డబ్బు ఎప్పుడైనా సంపాదించవచ్చు కానీ సమయం మాత్రం పోతే మళ్ళీ సంపాదిందుకోలేము. కాబట్టి యువత చెడు వ్యసనాల వైపు మల్ల కుండా మంచిగా చదువుకొని ఉన్నతమైన స్థానాలను ఏర్పరచుకొని మీ భవిష్యత్తును బంగారుమయం చేసుకొవాలని యువతకు పిలుపునిచ్చారు. కార్యక్రమానికి భద్రాచలం బార్ అసోసియేషన్ సభ్యులు అంబేద్కర్ అవులూరి సత్యనారాయణ సాధన పల్లి సతీష్ భాష్యం శారద దాట్ల సంధ్య యలమందల జగదీష్ చల్లా శివ కృష్ణ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ నరేంద్ర డాక్టర్లు దివ్య నాయనా రామకృష్ణ నగేష్ మండల విద్యాశాఖ అధికారి పరిటాల వెంకటరమణ ఎస్సైలు నర్సిరెడ్డి కేశవులు చర్ల మండల యూత్ సభ్యులు నరసింహారెడ్డి పరిటాల సంతోష్ కుమార్. కొట్టే నవీన్ బొబ్బిలిపాటి రవి కిరణ్ కిషోర్ రామలక్ష్మణ్ విద్యార్థులకు భోజన సదుపాయం కల్పించిన తేగడ ఐశ్వర్య మహిళా శక్తి అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న పెన్షన్ పెంపు విషయంలో జాప్యం

## ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్

**కాల్వ శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా, సెప్టెంబర్ 20 అక్షరం న్యూస్:**

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు మండలంలోని గంగారం గ్రామంలో వికలాంగులు వృద్ధులు వితంతువులు చేయూత పెన్షన్ దారుల ఆధ్వర్యంలో గంగారం గ్రామపంచాయతీ కార్యాలయం ఎదురుగా ధర్నా చేపట్టారు అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శి ఎండి జాహిద్ కి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో వృద్ధులకు వితంతువులకు మరియు వికలాంగులకు ఉన్నదాంట్లో రెట్టింపు చేస్తామని మాట ఇవ్వడం జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న వృద్ధుల వితంతుల వికలాంగుల పెన్షన్ పెంపు విషయంలో జాప్యం చేయడం ఏమాత్రం సరికాదని చేయూత పెన్షన్ దారుల ఆగ్రహానికి గురికాకముందే వృద్ధులకు రూ. 4000 వితంతులకు రూ.4000 గీత కార్మికులకు బిడి కార్మికులకు రూ.4000 వికలాంగులకు రూ.6000 చెల్లించి 20 నెలల బకాయి ని కూడా వెంటనే మంజూరు చేసి వృద్ధుల వితంతువుల వికలాంగుల అభిమానాన్ని చూరగోనలి అన్నారు ఈ కార్యక్రమంలో వి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు బైరి రామ్మూర్తి, మేడి మల్లయ్య, విరగోని శంకర్, కుందేళ్ళ లక్ష్మి, రాచకొండ హేమలత, జీడీ పద్మ,పేరుమడ్ల జమన, కనకయ్య, ప్రమీల, కొమురమ్మ, మేడి లక్ష్మి, మరియు గంగారం, ఉసన్నపల్లి గ్రామ చేయూత పెన్షన్ దారులు వృద్ధులు, వితంతువులు మరియు వికలాంగులు తదితరులు పాల్గొన్నారు




# బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్,విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి.

మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 20/అక్షరం న్యూస్ :-నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు కొనసాగే సేవా పక్వాడ కార్యక్రమాలలో భాగంగా సేవ పక్వాడ మండల కన్వీనర్ బోగోజునాగేశ్వర చారి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని ఉప్పరపల్లి రోడ్డు లో గల ప్రాథమిక పాఠశాలలో పిల్లల ఆట స్థలంలో ఉండే వివిధ రకాల మొక్కలను డోజర్ సహాయంతో తొలగించి చదును చేయించి అనంతరం విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాను దేవ్ సింగ్ మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి జన్మదినం పురస్కరించుకొని బడుగు బలహీన వర్గాల పిల్లలు చదివే ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛభారత్, 6000/-రూపాయల విలువ గల స్టడీ మెటీరియల్ అందజేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పొదిల నరసింహారెడ్డి మాట్లాడుతూ మామూలు వ్యక్తి నుండి ప్రధానమంత్రి స్థాయికి ఎదిగిన నరేంద్ర మోడీ అడుగుజాడల్లో నడుస్తూ ఈ పాఠశాలలోని పిల్లలు కూడా కష్టపడి చదివి ఆ స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్, లెంకలపల్లి శ్రీనివాస్, బచ్చు లక్ష్మీనారాయణ, జుజ్జురి వీరభద్రా చారి, మంగిశెట్టి నాగయ్య, సింగంశెట్టి మధుకర్, గాంధీ వెంకట్ రెడ్డి, కంచ సురేందర్ పాఠశాల ఉపాధ్యాయులు మేరీ ,ఏ ప్రణీత, ఎస్ అనిత, జ్యోతి శ్రీ ,మేరీ వెన్నెల తదితరులు పాల్గొన్నారు.



# బోడ గుట్ట తండా పాఠశాలలో బతుకమ్మ సంబరాలు.

**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 20/అక్షరం న్యూస్ :-**

మండలంలోని పిక్లా తండా శివారు బోడగుట్ట తండా ప్రాథమిక పాఠశాలలో శనివారం బతుకమ్మ ముందస్తు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు బతుకమ్మలను అందంగా పేర్చి సాంప్రదాయంగా గౌరమ్మ లను పెట్టి వారి ఇంటి నుంచి తీసుకొని వచ్చారు. పాఠశాలలో బతుకమ్మ లను పెట్టి పూజలు చేశారు. బతుకమ్మల చుట్టూ రకరకాల నృత్యాలతో పాటలు పాడుతూ వైభవంగా పండుగ నిర్వహించారు.బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో,తీరైన పువ్వులను కోల్,సన్న సన్నజాజుల్లా వలలో, ఆటల్లో పాటల్లో చందమామ.. అంటూ రకరకాల ఉయ్యాల పాటలతో చప్పట్లు కొడుతూ విద్యార్థినులు వారి తల్లులు కలిసి బతుకమ్మ వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ప్రతి బతుకమ్మకు బహుమతి ఇవ్వడంతోపాటు ప్రథమ బహుమతి, ద్వితీయ బహుమతి 116 చొప్పున నగదు బహుమతులు ఇవ్వనైనది.అలాగే పాఠశాలలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులంతా సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం డివి రమణ,ఉపాధ్యాయుడు గనె యాదగిరి, పావన,అంగన్వాడీ టీచర్ నీల, పద్మ , గ్రామ కార్యదర్శి నివాస్ రెడ్డి, కారోబార్ నరేష్, గ్రామస్తులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# సమన్వయంతో పనిచేసి అటవీ సంపద సంరక్షించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**జిల్లా అటవీ సంరక్షణ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్-20 అక్షరం న్యూస్**

జిల్లాలోని రెవెన్యూ, పోలీసు, అటవీ శాఖ అధికారులు సమన్వయంతో పని చేస్తూ అటవీ సంపదను సంరక్షించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన లిజిల్లా అటవీ సంరక్షణ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , అదనపు కలెక్టర్ డి.వేణు, డీసీపీ కరుణాకర్‌లి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి జిల్లాలో అటవీ నరికివేత జరగడానికి ఎట్టి పరిస్థితుల్లో అనుమతించడానికి వీలు లేదని, అటవి నరికివేతకు పాల్పడే వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరిస్తూ క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఎక్కడ కొత్త అటవీ ఆక్రమణలు అనుమతించవద్దని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా అటవీ అధికారి శివయ్య ఆటవి యొక్క స్థితిగతులపై ప్రొజెక్టర్ ద్వారా అధికారులకు వివరించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, ఏసీపి లు కృష్ణ, రమేష్, అటవీ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వివేకవర్ధిని హైస్కూల్లో ఘనంగా బతుకమ్మ ముందస్తు వేడుకలు.





**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 20/అక్షరం న్యూస్ :-**

మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో శనివారం బతుకమ్మ ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు రంగురంగుల దుస్తులు ధరించి బతకమ్మలను చేత పట్టుకొని పాఠశాలకు రావడం జరిగింది.పాఠశాల ఆవరణలో బతుకమ్మలను ఆడుతూ నృత్యాలు చేశారు.అనంతరం పాఠశాల కరస్పాండెంట్ యాకాంతం గౌడ్ మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు తెలియజేయాలని ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన రావణ వద కార్యక్రమాన్ని నిర్వహించారు.చిర్ర నరేష్ ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు.



మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 20/అక్షరం న్యూస్ :-బతుకమ్మ పండుగను పురస్కరించుకొని అమినాపురంలోని లిటిల్ సిటిజెన్ స్కూల్లో వేడుక నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిలోని బతుకమ్మ పండుగ గురించి విద్యార్థులకు తెలియపరుస్తూ బతుకమ్మ ఆటపాట పాడి ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి పండుగ వాతావరణం లో ఆనందంగా గడిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శకుంతల ఉపాధ్యాయులు జ్యోతి, రజిత, స్రవంతి, శివాని, సౌజన్య, ప్రశాంతి, ఫర్జానా, ప్రీతి పాల్గొన్నారు.

# కేసముద్రం ప్రాథమిక పాఠశాలలో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు.

**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 20/అక్షరం న్యూస్ :-**

ప్రభుత్వ పాఠశాలలకు(ఆదివారం )నుండి బతుకమ్మ సెలవులు ఇస్తున్న నేపథ్యంలో శనివారం కేసముద్రం గ్రామ ప్రాథమిక పాఠశాలలో పాఠశాల విద్యార్థులందరూ బతుకమ్మ పండుగ వేడుకలను ముందస్తుగా ఘనంగా జరుపుకున్నారు.ఈ బతుకమ్మ వేడుకలకు విద్యార్థులే పూలు సేకరించి బతకమ్మ ను పేర్చి బతుకమ్మ పాటలు పాడుకుంటూ ఎంతో ఉత్సాహంగా ఊయలలూగుతు కోలాటం ఆడారు.



# జాతీయ రహదారుల పెండింగ్ భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలి










**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు**

**జాతీయ రహదారుల నిర్మాణ పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ లతో సమీక్షించిన సీఎస్**

**ఖమ్మం, సెప్టెంబర్ 20 (అక్షరం న్యూస్)**

జాతీయ రహదారుల నిర్మాణాలు అయ్యేలా పెండింగ్ భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి సిఎస్, జాతీయ రహదారుల నిర్మాణ పురోగతిపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డిఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి పాల్గొన్నారు. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్డు, హైదరాబాద్ విజయవాడ ఎన్.హెచ్ 65 ఆరు లైన్ల రోడ్డు పనులు, హైదరాబాద్ నుంచి అమరావతి, మచిలీపట్నం గ్రీన్ ఫీల్డ్, హైదరాబాద్ - డిండి ఎన్ హెచ్ 765 నాలుగు లైన్ల రోడ్డు, ఎన్.హెచ్ 163 మన్నెగూడ సెక్షన్ 4 లైన్ల రోడ్డు, హైదరాబాద్ - మంచిర్యాల కారిడార్ 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే కారిడర్ పనులపై సీఎస్ సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సిఎస్. కే.రామకృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన పలు జాతీయ రహదారుల నిర్మాణ పనులు భూ సేకరణ ఆలస్యం కావడం వల్ల పురోగతి ఆశించిన స్థాయిలో ఉండటం లేదని, దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయనున్నారని తెలిపారు. నాగపూర్ విజయవాడ ప్రాంతాలను కలుపుతూ వేసే ఎన్.హెచ్.163జి 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే మన రాష్ట్రంలో 278 కి.మీ. వేయాల్సి ఉంటుందని, దీనికి అవసరమైన 1382 హెక్టార్ల భూ సేకరణకు ఇప్పటి వరకు 1184 హెక్టార్ల భూ బదలాయింపు పూర్తి చేశామని అన్నారు. కోర్టు కేసులలో సకాలంలో ప్రభుత్వం తరపున వాదనలు వినిపించి స్టే తొలగిపోయేలా చూడాలని అన్నారు. భూ సేకరణ సంబంధించి పెండింగ్ ఉన్న ఆర్బిట్రేషన్ అవార్డు కేసులు పరిశీలించి త్వరగా డిస్పోజ్ చేయాలని అన్నారు. భూ సేకరణ అంశంలో రైతులను ఒప్పించేందుకు స్థానిక మంత్రివర్యులు, ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధుల సహకారం తీసుకోవాలని అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ చేసేందుకు నిధులు అందుబాటులో ఉన్నాయని, పెండింగ్ భూసేకరణ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి జాతీయ రహదారుల నిర్మాణ పనులు పూర్తి అయ్యేలా చూడాలని సీఎస్ ఆదేశించారు. భూసేకరణ అంశంలో ఉండే చిన్న, చిన్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించి పనులు త్వరగా జరిగేలా చూడాలని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎన్.హెచ్ 163జి పరిధిలో ఖమ్మం జిల్లాలో కోర్టు స్టే ముగిసినందున 12 కిలో మీటర్ల మేర రోడ్డు వేసేందుకు 42 హెక్టార్ల భూసేకరణ వేగవంతంగా పూర్తి చేసి, అక్టోబర్ చివరి నాటికి ఎన్.హెచ్.ఏ. కు భూ బదలాయింపు చేస్తామని అన్నారు. కొదుమూరులో పెండింగ్ ఉన్న 7.39 హెక్టార్ల భూ బదలాయింపు రాబోయే 10 రోజులలో పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో నేషనల్ హైవే పిడిలు రామాంజనేయ రెడ్డి, దివ్య, ఈఈ యుగేందర్, భూగర్భ,గనుల సహాయ సంచాలకులు ఆర్.సాయినాథ్, కలెక్టరేట్ భూ సేకరణ విభాగం సెక్షన్ అధికారులు, ఇంజనీరింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ...ఎమ్మెల్యే విజయ్



కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, సెప్టెంబర్ 20 అక్షరం న్యూస్:మండలంలోని మిర్జంపేట గ్రామానికి చెందిన ఉయ్యాల మొగిలి ఉయ్యాల మనీష్ తండ్రి సంపత్ ఉయ్యాల కొంరమ్మలు గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో హాస్పటల్ లో వైద్యం చేయించుకోగా వైద్య ఖర్చుల కోసం గ్రామ మాజి ఎంపీటీసీ పోశాల సదానందం గౌడ్ కి సమాచారం అందించగా సదానందం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే సహకారంతో ముఖ్యమంత్రి సహాయానిది సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చెయ్యగా ఉయ్యాల మొగిలికి రూ.40,000,సంపత్ కు రూ.15000 కొంరమ్మకు రూ, 52000 వచ్చిన చెక్కులను పెద్దపల్లి జిల్లాలోని నందన గార్డెన్ లో బాధితులకు చెక్కులను అందజేశారు అనంతరం బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు ఈకార్యక్రమంలో కాల్వ శ్రీరాంపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాజనవేన సదయ్య, మాజి ఎంపీటీసీ పోశాల సదానందం గౌడ్, యువజన సంఘం మండల అధ్యక్షులు సొన్నాయి టెంకం శివరామకృష్ణ, అరెల్లి రమేష్, మాజి మార్కెట్ చైర్మన్ చెర్మన్ జిన్న రామచంద్ర రెడ్డి, రానవేన శ్రీనివాస్, మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రెయిన్బో పాఠశాలలో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు..



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) సెప్టెంబర్ 20 అక్షరం న్యూస్:**

కల్వచర్ల లోని రెయిన్బో పాఠశాలలో బతుకమ్మ వేడుకలు ముందస్తు ఎంతో ఘనంగా నిర్వహించారు. మాతృమూర్తులు బతుకమ్మలను ఎంతో అందంగా తయారు చేసుకుని తీసుకువచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణలో ఆడపడుచులు జరుపుకునే అతిపెద్ద పండుగ బతుకమ్మ అని తొమ్మిది రోజులు అమ్మవారిని తొమ్మిది రకాల నైవేద్యాలతో పూజిస్తారని, ఎంగిలి పూలతో మొదలుకొని సద్దుల బతుకమ్మతో ముగుస్తుందని తొమ్మిది రోజులు యొక్క విశిష్టతను ప్రిన్సిపల్ వెలిశోజు శ్రీధర్ తెలియజేశారు.అలాగే బతుకమ్మలను అందంగా తయారు చేసుకుని తీసుకువచ్చిన మహిళలకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు విద్యార్థుల మాతృ మూర్తులు ఎంతో ఉత్సాహంగా బతుకమ్మ ఆడుతూ ఆనందంగా గడిపారు.

## విశ్వభారతి విద్యాసంస్థల్లో బతుకమ్మ సంబరాలు







**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రేపటి నుంచి దసరా సెలవులను పురస్కరించుకొని శనివారం విశ్వభారతి, నవోదయ ,సెయింట్ జోసెఫ్ పాఠశాలల్లో బతుకమ్మ ఉత్సవాలను చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్ ప్రారంభించారు . అన్ని క్లాసుల అమ్మాయిలు వారి మదర్స్ కలిసి ఉపాధ్యాయినీ లతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు.ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో పాటుగా పిల్లల తల్లిదండ్రులు కూడా పోటీపడి బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు ఒక్కొక్క ఇంటి నుండి ఒక్కొక్క బతుకమ్మ తీసుకోవచ్చు బతుకమ్మ పండుగను ఘనంగా విజయవంతం చేశారు.

ఇదే సందర్భంగా దసరా రోజు నిర్వహించే రావణాసుర వధ కార్యక్రమాన్ని కూడా విద్యార్థులు ఆకర్షణీయమైన వేషధారణతో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆకర్శనీయంగా మంచి బతుకమ్మలను తీసుకువచ్చిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ తిరుపతి గౌడ్, ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్, నోయల్ జోసెఫ్, ఆశాలత, ఇన్చార్జీలు స్వప్న ,సునీత ,విజయ జగన్ మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గిరిజనులు అభివృద్ధి చెందడం చాలా సంతోషం





**విశ్రాంత ఐఏఎస్ ఐవి సుబ్బారావు**

**భద్రాచలం, సెప్టెంబర్ 20 (అక్షరం న్యూస్)**

అత్యధిక శాతం గిరిజనులు నివసించే ఈ జిల్లాలో గిరిజనుల సాంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు పాటిస్తూ కలిసికట్టుగా ఉండి అభివృద్ధి దిశగా అడుగులు వేస్తూ అభివృద్ధి పథంలో నడుస్తున్న గిరిజనుల అభివృద్ధి ఫలాలను పరిశీలించడానికి జిల్లాకు వచ్చి గ్రామాలను తిరిగి గిరిజనులకు కల్పిస్తున్న మౌలిక వసతుల గురించి వారి ద్వారానే అడిగి తెలుసుకున్నానని గిరిజనులు అభివృద్ధి చెందడం చాలా సంతోషంగా ఉందని విశ్రాంత ఐఏఎస్ ఐవి సుబ్బారావు అన్నారు. శనివారం భద్రాచలం ఐటిడిఏ ద్వారా గిరిజనులకు అందిస్తున్న వివిధ స్వయం ఉపాధి పథకాలు సంక్షేమ పథకాల ఇన్వెస్టిగేషన్ లో భాగంగా మరియు ట్రైబల్ మ్యూజియంను ఐటీడీఏ పీవో బి. రాహుల్ తో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనీ ఆదివాసి గ్రామీణ ప్రాంతాలలో గిరిజనులు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందే విధంగా వారికి సూచనలు ఇచ్చి వారు ఆర్థికంగా నిలదొక్కుకునే గిరిజనులకు ఆదాయ మార్గాలకు సంబంధించిన అంశాలను పరిశీలించడం జరిగిందని,అంతరించిపోతున్న గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు నేటితరం యువతీ యువకులకు తెలిసే విధంగా మ్యూజియం రూపకల్పన చేసి పాత తరం వస్తువులు ఆభరణాలు వారి జీవన విధానాల పెయింటింగ్ చిత్రాలను కళ్ళకు కట్టినట్లు అమర్చడం చాలా బాగుందని అందుకు ఐటీడీఏ పీఓను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఆయన అన్నారు. అలాగే గిరిజనుల జీవిత చరిత్ర, మ్యూజియంలో పొందుపరిచిన ప్రతి కళాఖండాలను సందర్శకులకు తెలిసే విధంగా తెలుగులో బోర్డులు రాయించడం చాలా బాగుందని అన్నారు. అనంతరం ఐటీడీఏ ద్వారా మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజన కుటుంబాలకు అర్హులైన ప్రతి ఒక్కరికి వివిధ రకాల సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, పై చదువులు చదవడానికి ఆర్థిక సహాయంతో పాటు పై కోర్సులు చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ల్యాప్టాప్ లు అందిస్తున్నామని అన్నారు. అనంతరం విశ్రాంతి ఐఏఎస్ సుబ్బారావు దంపతులకు ట్రైబల్ మ్యూజియం సంబంధించిన కాఫీ బుక్ మరియు మెమొంటోను అందించి సత్కరించారు. అనంతరం రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కోఆర్డినేటర్ కాంతారావు ఆదివాసి గిరిజన గ్రామాలలో రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ మేనేజర్ ఆదినారాయణ, మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి, రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి రాజు, మ్యూజియం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాలికలకు మార్షల్ ఆర్ట్స్, సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణలు భవిష్యత్తులో ఉపయోగం

**భద్రాచలం, సెప్టెంబర్ 20 (అక్షరం న్యూస్)**

బాలికలకు చదువుతోపాటు తనకు తాను రక్షించుకోని తన తోటి వారికి ఎటువంటి ఆపదలు వచ్చినా ధైర్యంతో మొక్కవోని దీక్షతో ఎదిరించి సమాజంలో సుఖంగా జీవించడానికి మార్షల్ ఆర్ట్స్, సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణలు నేర్చుకోవడం బాలికలకు భవిష్యత్తులో కష్టకాలంలో ఎంతో ఉపయోగపడతాయని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శనివారం భద్రాచలం పట్టణంలోని డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పిఓను కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది ఘనంగా స్వాగతం అనంతరం బాలికల ఆత్మరక్షణ శిక్షణ కార్యక్రమంలో శిక్షణ తీసుకున్న బాల బాలికలకు ప్రశంసా పత్రాలు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల బాలికల ఆత్మ రక్షణకు మహిళా సాధికారత ఆధ్వర్యంలో కరాటే మరియు మార్షల్ ఆర్ట్స్ సెల్ఫ్ డిఫెన్స్ వంటి శిక్షణలు అందించి సమాజంలో వారు కష్టకాలంలో ధైర్యంగా ముందడుగు వేయడానికి ఇటువంటి శిక్షణలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. 15 రోజులపాటు శిక్షణ తీసుకున్న బాల బాలికలు ప్రతిరోజు వాటికి సంబంధించిన మెళుకువలు సాధన చేస్తూ ఉండాలని, కష్ట సమయంలో మాత్రమే మీరు నేర్చుకున్న మార్షల్ ఆర్ట్స్ విద్యకు పని కల్పించాలన్నారు. నేటి సమాజంలో బాల బాలికలు సుఖంగా జీవించాలంటే ఆత్మరక్షణకు ఇటువంటి విద్యలు నేర్చుకోవడం అత్యవసరమని, ఇది వారికి ధైర్యం ఆత్మవిశ్వాసం మనసులో నిండుకొని ముందడుగు వేయడానికి శక్తిని ఇస్తుందని అన్నారు. ఇటువంటి విద్యలు విపత్కర పరిస్థితిలో మాత్రమే ఇటువంటి విద్యలకు పని చెప్పాలని, ఎప్పుడు పడితే అప్పుడు ఎవరు మీద పడితే వారి మీద ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించకూడదని బాలికలకు సూచించారు. అనంతరం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్ మాట్లాడుతూ డిగ్రీ కళాశాలలో చదువుతున్న బాలికల కోసం ఆత్మ రక్షణ శిక్షణ మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో ఆగస్టు 29 నుండి సెప్టెంబర్ 16 వరకు 15 రోజులపాటు కరాటే మరియు మార్షల్ ఆర్ట్సో సెల్ఫ్ డిఫెన్స్ ఎక్స్ ఫైర్ షేక్ హర్షద్ ఆధ్వర్యంలో శిక్షణ అందించడం జరిగిందని, బాలికలు ఎంతో శ్రద్ధతో శిక్షణలో పాల్గొని తమరక్షణకు కావలసిన నైపుణ్యాలు నేర్చుకొని మహిళల భద్రతపై అవగాహన పెంచుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రఘు సుమా ప్రోగ్రాం ఆఫీసర్, వైస్ ప్రిన్సిపాల్ హవేల, అకడమీక్ కోఆర్డినేటర్ హిమజ, మహిళా సిబ్బంది కపిల భారతి, సమీరా, శ్రీలత, పర్యవేక్షకురాలు రేవతి, పూర్ణిమ, కల్పన, శరణ్య, పావని, భవాని, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జోరుగా ఐ.యల్.పి.ఏ సభ్యత్వ నమోదు..



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 20 సెప్టెంబర్/ అక్షరం న్యూస్ :

ఇండియన్ లీగల్ ప్రొఫేషనల్స్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కన్వీనర్ జనపరెడ్డి గోపి కృష్ణ అధ్యక్షతన క్రియాశీలక సభ్యత్వం నమోదు కార్యక్రమం కొత్తగూడెం జిల్లా కోర్టు లో నిర్వహించారు. కొత్తగూడెం కోర్టు న్యాయవాదులు ఎర్ర శ్రీనివాసరావు, సాయి లహరీ తదితరులు సభ్యత్వం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు అంబటి రమేష్, యెర్రాపాటి కృష్ణ, మారపాక రమేష్, మహమ్మద్ సాదిక్ పాషా, అంకుష్ పాష తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ జాతీయ మహాసభలకు తొమ్మిది మంది ప్రతినిధులు

- **కేంద్రపరిధిలోని జిల్లా సమస్యలను తీర్మానంగా ప్రవేశపెడతాం**
- **సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/20 సెప్టెంబర్/ అక్షరం న్యూస్:

21 తేదీ నుంచి ఐదు రోజులపాటు పంజాబ్ రాష్ట్రంలోని చండీఘర్లో జరగనున్న సిపిఐ జాతీయ మహాసభలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి తొమ్మిది మందికి అవకాశం లభించించి. ఎంపికైన ప్రతినిధులు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాధం, కల్లూరి వెంకటేశ్వర్ రావు, నరాటి ప్రసాద్, సారెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీకుమారి, ఎస్ డి సలీం, సలిగంటి శ్రీనివాస్, దేవరకొండ శంకర్ శనివారం చండీఘర్కు బయలుదేరివెళ్లారు, రాష్ట్ర పార్టీ కోటానుంచి కొత్తగూడెంకు చెందిన ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రతినిధిగా పాల్గొననున్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ రాష్ట్రంలోని కోల్బెల్ట్ ప్రాంతాల్లో ప్రతిపాదనలో వున్న నూతన బొగ్గుగనుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అదేవిధంగా మహాత్మగాంధీ గ్రామీణ ఉపాధి హామీపథకం, వన్ ఆఫ్ సెవెంటీ చట్టం అమలు, కార్మిక చట్టాల, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, గ్రామీణ ప్రాతంలో గిరిజన, గిరిజనేత పేదల భూ సమస్యలు, విమానాశ్రయం, జిల్లాలో కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటు వంటి వాటిపై జిల్లా తరుపున తీర్మానం ప్రవేశపెడతామని తెలిపారు.

## ప్రపంచ స్వచ్ఛతా దినోత్సవం సందర్భంగా పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించిన

- **బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్**



శేరిలింగంపల్లి సెప్టెంబర్ 20 అక్షరం ప్రతినిధి గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీలో కమిటీ హాల్ ఓపెన్ మోరి నాలలో చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతూ ప్రజలు సమీప కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యని నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ జిహెచ్ఎంసి సిబ్బంది సహాయంతో మోరి నాలా ని దగ్గరుండి శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రబలుతున్న వ్యాధులన్నీ మన పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడం వలనే. కాబట్టి కాలనీలోని ప్రతి కుటుంబం తమ బాధ్యతగా తీసుకొని తమ ఇంటిని పరిసరాలను కాలనీని పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. వర్షాలు అధికమైనందున వ్యాధులు కూడా అధికమవుతాయి. కాలనీ ప్రజలు వ్యాధుల బారిన పడకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన డిజిఎం ను పరామర్శించిన టీబీజీకేఎస్ నాయకులు



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 20 అక్షరం న్యూస్:

సింగరేణి సంస్థ ఆర్జీ-3, ఏపీఏ డివిజన్ బీసీ ఓబిసి లైజన్ ఆఫీసర్, ఐఈడీ డిజిఎం కాలెపు చంద్రశేఖర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా శనివారం ఆర్జీ 3 టీబీజీకేఎస్ నాయకులు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య, సెంట్రల్ కమిటీ నాయకులు దేవ శ్రీనివాస్, ఓసిపి వన్ ఫిట్ సెక్రటరీ గిటుకు శ్రీనివాస్, డివిజన్ నాయకులు సైన్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింబం బతుకమ్మ పండుగ

- **ప్రగతి కరస్పాండెంట్ ఆబ్బా కేశవరెడ్డి**
- **ప్రగతి పాఠశాలలో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు**




రామగిరి (పెద్దపల్లి జిల్లా) సెప్టెంబర్ 20 అక్షరం న్యూస్:

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింబం బతుకమ్మ పండుగ అని ప్రగతి పాఠశాల కరస్పాండెంట్ ఆబ్బా కేశవరెడ్డి అన్నారు. శనివారం రామగిరి మండలం కలవచర్ల గ్రామంలోని ప్రగతి పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు వారి తల్లిదండ్రులు రంగురంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలతో పాఠశాల ఆవరణలో విద్యార్థులు మరియు సిబ్బందితో కలిసి బతుకమ్మ ఆడారు ఈ సందర్భంగా బతుకమ్మ పండుగ విశిష్టతను గూర్చి పాఠశాల రెస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి విద్యార్థులకు వివరించారు. ముందస్తు పిల్లలందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కొలనులో నిమర్జనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ కొప్పుల గోవర్ధన్ రావు, విద్యార్థులు తల్లిదండ్రులు మరియు అధ్యాపక బృందం పాల్గొనడం జరిగింది.

## ట్రినిటీ పాఠశాలలో బతుకమ్మ ముందస్తు సంబరాలు



పెద్దపల్లి రూరల్ 20 అక్షరం న్యూస్

ట్రినిటీ ఉన్నత పాఠశాల కాసులపల్లిలో ముందస్తు బతుకమ్మ పండుగ సంబరాలు చాలా సందడితో ఘనంగా ఆనందంగా జరిగాయి మహిళ ఉపాధ్యాయులు బాలికలు తీరొక రంగు రంగుల పువ్వులతో బతుకమ్మలు పేర్చి అనంతరం బతుకమ్మలకు అమ్మవారికి ప్రిన్సిపల్ అడప బాపురెడ్డి నైవేద్యములు అల్పహారములు సమర్పించి టెంకాయ సమర్పించి జ్యోతి ప్రజ్వలన చేయగా బ్యాండ్ మేళాలతో పాఠశాల మైదానంలోకి తీసుకెళ్లి ఒకచోట పెట్టి సాంప్రదాయ జీవనశైలి సామాజిక చైతన్యం కలిగించే మనకు అలసటను పోగొట్టి ఆహ్లాదనిచ్చే పాటలతో ఆరోగ్యంగా చూడమ్మా ఉయ్యాలో అంటూ చప్పట్లతో ఆడిపడి కోలలతో కోలాటంలు వేసి మహిళలు బాలికలు ఉపాధ్యాయినీలు అందరినీ అలరింప చేశారు ప్రిన్సిపల్ అడప బాపురెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ బతుకు నిచ్చేదని విజయదశమి దసరా పండుగ విజయాన్ని ఇచ్చేదని రైతులకు ప్రజలకు ప్రభుత్వాలకు దేశానికి ప్రతి ఒక్కరికి మంచి ఆలోచన ఆరోగ్యం ఆర్థిక అభివృద్ధిని పెంపొందించాలని అందరిలో స్నేహభావం సహాయ సహకార భావం పెరిగి మన సాంప్రదాయాలను ఔనత్యాన్ని పండుగలను కాపాడుకుంటూ ఆదర్శంగా భవిష్యత్ తరాలకు మార్గదర్శకాలుగా ఉండాలి అని బతుకమ్మ విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎం భూదేవి ఎంగీతా కే మౌనిక ఏ శ్యామల కే సౌందర్య బి మంగ పి సువార్త టీ సమ్మయ్య కే రామస్వామి, కే సతీష్ కుమార్, అవినాష్ మహిళలు, పోషకులు విద్యార్థులు పాల్గొన్నారు

## పాపిరెడ్డి కాలనీలో 'మన బస్తి బాట'

- **కాలనీల సమస్యలు పరిష్కరించే వరకు మన బస్తీబాట కొనసాగుతుంది.**
- **బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మారబోయిన రవి యాదవ్.**



శేరిలింగంపల్లి సెప్టెంబర్ 20 అక్షరం ప్రతినిధి 106వ డివిజన్లోని పాపిరెడ్డి కాలనీలో ప్రజా సమస్యలపై మన బస్తి బాట కార్యక్రమం యొక్క 7వ రోజు విజయవంతంగా నిర్వహించబడింది. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మారబోయిన రవి యాదవ్ ఉదయం 7 గంటలకే పాపిరెడ్డి కాలనీ చేరుకుని, గాంధీ విగ్రహానికి పుష్పాంజలి అర్పించిన తర్వాత వీధి వీధిగా ప్రజల సమస్యలను నేరుగా విన్నారు. ప్రజలు తెలిపిన ప్రధాన సమస్యలు తాగునీటి సమస్య, డ్రైనేజీ సమస్య, స్ట్రీట్ లైట్ల లోపం విద్యుత్ స్తంభాలపై దీపాలు లేవు. గవర్నమెంట్ స్కూల్ దగ్గర స్ట్రీట్ రోడ్ ఓపెన్ డ్రైనేజీ వల్ల పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చందానగర్ రైల్వే స్టేషన్ ట్రాక్ పక్కల చెత్త కవర్లు గుట్టలు గుట్టలుగా వేయడం వలన ప్రజలు సీజనల్ వ్యాధులకు గురవుతారని ఇక్కడ అంత పేదవారు నివసిస్తున్నారని తక్షణమే ఈ సమస్య పరిష్కార దిశగా చూడాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మారబోయిన రవి యాదవ్ అన్నారు. ఈ సమస్యలన్నింటినీ తక్షణంగా జివెచ్ఎంసి అధికారుల దృష్టికి తీసుకువెళ్తాను. ప్రజల ప్రాథమిక సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పని చేస్తాను అన్నారు. ఈ కార్యక్రమం లో మల్లేష్ ముదిరాజ్, స్వామీనాథ్, వెంకటరెడ్డి, ప్రభాకర్ గౌడ్, గడ్డం శ్రీనివాస్, సత్తి గౌడ్, నవీన్ గౌడ్, గడ్డ మహేష్, సాయి నందన్ ముదిరాజ్, పవన్, ప్రేమ్, స్వామి ముదిరాజ్, శివాజీ, సుమన్, రాజు గౌడ్, జంగయ్య, బాలరాజు, శంకర్, అనిల్ యాదవ్, మున్నా, రాజు గౌడ్, వెంకట్, కృష్ణ, నర్సింహా, తదితరులు పాలుగొన్నారు.

## కలెక్టర్ పై నిరాధారమైన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాం

- **... జిల్లా టీజ్యాక్ అధ్యక్షుడు బొంకూరి శంకర్**



పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్-20 అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా కలెక్టర్పై నిరాధారమైన ఆరోపణలు చేయడానికి జిల్లా టీజ్యాక్ చైర్మన్ బొంకూరి శంకర్ తీవ్రంగా ఖండించారు.రామగుండం లోని ఒక ఆశ్రమ పాఠశాల నిర్వాహకులు వారి సొసైటీకి 10 గుంటల భూమి కేటాయించడానికి జిల్లా సంక్షేమ అధికారి ద్వారా కలెక్టర్ డబ్బులు అడుగుతున్నారని ఆరోపించడాన్ని

టీజ్యాక్ చైర్మన్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎల్లప్పుడు ప్రజా సమస్యలు విద్యా ఉద్యోగాలు యువత భవిష్యత్తు వృద్ధుల సంక్షేమం వంటి అనేక అంశాలపై కృషి చేస్తున్నారని, కలెక్టర్ పై అసత్య ప్రచారం చేయడం ఉద్యోగుల మనో ధైర్యం దెబ్బ తీయడమేనని అన్నారు.కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న తర్వాత ప్రభుత్వ పాఠశాల, సంక్షేమ వసతి గృహాలు కేజీబీవీలలో విద్యార్థులకు తగిన వత్తులు రూపకల్పనకై అన్ని విధాల నిధులు విడుదల చేస్తూ నాణ్యమైన సౌకర్యాలు కల్పిస్తున్నారని, సీనియర్ సిటిజన్ జాకిట్ ప్రకారం కొడుకులు వారి వృద్ధులను తల్లిదండ్రులను సంక్షేమం చూడనట్లయితే వారిపై కఠినంగా వ్యవహరించి తగిన చర్యలు తీసుకుంటూ భరోసా కల్పిస్తున్నారని అన్నారు ప్రజలకు మేలు చేసే ఎన్నో సంక్షేమ పథకాల అమలుకు కలెక్టర్ ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు నిర్విరామంగా శ్రమిస్తున్న కలెక్టర్ పై ఆరోపణలు చేయడం పనిచేసే ఉద్యోగులు మన భావాలకు తీవ్రమైన భంగం కలుగుతుందని దీనిని జేఏసి పక్షాన ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు వీర బుచ్చయ్య మాధవి రవీందర్ ప్రభాకర్ వాణిశ్రీ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## వాణి లో అలరించిన ముందస్తు బతుకమ్మ వేడుకలు



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 20 అక్షరం న్యూస్:

రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని వాణి సెకండరీ పాఠశాలలో శనివారం ముందస్తు బతుకమ్మ పండుగ సెలబ్రేషన్లు అలరించాయి. పాఠశాల ప్రిన్సిపల్ ప్రియదర్శని ముందస్తు పిల్లలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ అనేది తెలంగాణలో ముఖ్యమైన పండుగ అని, తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మ పండుగ ప్రధాన పాత్ర పోషించిందని, మహిళలు పూలతో జరుపుకునే ప్రత్యేకమైనటువంటి దేశంలోనే ఏకైక పండుగ బతుకమ్మ పండుగ అని తెలియజేశారు. అనంతరం పిల్లలతో ఉపాధ్యాయులు టీచర్స్ బతుకమ్మ ఆడి పాడి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పీఈటి బొద్దుల తిరుపతి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అన్న సమారాధన నిరంతరం కొనసాగుతుంది

- **హెూప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్**
- **అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న జబర్దస్త్ ఫేం రాంప్రసాద్**



శేరిలింగంపల్లి సెప్టెంబర్ 20 అక్షరం ప్రతినిధి హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం ఏంతో గొప్పదని రంగారెడ్డి గ్రంథాలయ చైర్మెన్ ఏలుగంటి మధుసూధన్ రెడ్డి తెలిపారు. హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 150 వ అన్నదాన కార్యక్రమం లో జబర్దస్త్ టీం సభ్యుడు రాంప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు . కార్యక్రమంలో పాల్గొన్న సుమారు 2000 మందికి హెూప్ వాలంటీర్లు ఏలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేపట్టారు. అన్న దాన కార్యక్రమం 150 వారాలుగా కొనసాగడం ఏంతో గొప్ప విషయమని జబర్దస్త్ ఫేం రాంప్రసాద్ తెలిపారు. 2 వేల మంది ఒక పద్దతి క్రమంలో భోజన కార్యక్రమంలో పాల్గొనడం పట్ల ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. ఈ సంధర్భంగా హెూప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3 సంవత్సరాల క్రితం ప్రారంభం చేసిన అన్న సమారాధన నిరంతరం కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెూప్ ఫౌండేషన్ సభ్యులు, లయన్స్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫెడరేషన్ ఆఫ్ లీగల్ ప్రొఫెషనల్స్ కమిటీ రాష్ట్ర కన్వీనర్‌గా అడ్వకేట్ ఇంతియాజ్ పాషా నియామకం..




భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / సెప్టెంబర్ 20 / అక్షరం న్యూస్ –:
ఫెడరేషన్ ఆఫ్ లీగల్ ప్రొఫెషనల్స్ కమిటీ రాష్ట్ర కన్వీనర్‌గా కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్‌కు చెందిన అడ్వకేట్ ఇంతియాజ్ పాషా నియమితులైనట్లు అధ్యక్షుడు దిలీప్ చౌదరి తాళ్లూరి ప్రకటించారు. ఈ నియామకంతో సంస్థ మరింత బలపడుతుందని, తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల సంక్షేమం కోసం ఆయన కృషి చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ నియామకంపై సంతోషం వ్యక్తం చేసిన ఇంతియాజ్ పాషా, తెలంగాణ న్యాయవాదుల సమస్యలను రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి, న్యాయవాదుల సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలిపారు.

## దుర్గామాత పోస్టర్ ఆవిష్కరించిన ఎస్సై దికొండా రమేష్



ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 20(అక్షరం న్యూస్)
ఓదెల మండలంలోని పొత్కపల్లి గ్రామంలో దేవి శరన్నవరాత్రులను పునస్కరించుకొని దుర్గాభవాని కమిటీ ఆధ్వర్యంలో గత పది సంవత్సరాల నుండి అమ్మవారి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడుతుంది దీని పునస్కరించుకొని భవాని కమిటీ ఆధ్వర్యంలో శనివారం అమ్మవారి విగ్రహాన్ని మరియు పోస్టర్ ఆవిష్కరణ నకు ఎస్సై దికొండ రమేష్ చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పొత్కపల్లి ఎస్సై డికొండ రమేష్ మరియు ఓదెల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి మాజీ సర్పంచ్ ఆళ్ల రాజిరెడ్డి అదేవిధంగా గ్రామ ముఖ్య నాయకులు భవాని కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆటపాటలతో ఊరేగింపుగా బొడ్డెమ్మ తల్లినీ నీటిలో నిమజ్జనం



ఓదెల/పెద్దపల్లి సెప్టెంబర్ 20(అక్షరం న్యూస్)
ఓదెల మండలంలోని పెద్ద కొమిర గ్రామంలో బొడ్డెమ్మ తల్లిని పెట్టుకోవడం కోసం తొమ్మిది రోజులు అందరూ ఒక దగ్గర ఆడుకోవడం కోసం బొడ్డెమ్మ తల్లినీ తయారు చేయడం కోసం అడవికి వెళ్లి పుట్ట మట్టి తెచ్చి రౌండ్ పీట మీద ఐదు గద్దెలు పైకి గోపురంల వచ్చేలా చేసి ఆపైన చిన్న గిన్నె అందులో పసుపు గౌరమ్మ నుపెట్టి బొడ్డెమ్మను తయారుచేసి తీరొక్క పూలతో అందులో గౌరమ్మను పెట్టి తొమ్మిది రోజులు ఆటపాటలతో గడిపిశనివారం చెరువులో నిమజ్జనం చేయడం కోసం ఊరేగింపుగా కోలాటాలతో ఊరేగింపు తో నిమజ్జనం చేసి పోయిరా బొడ్డమ్మ పోయిరావమ్మా నిద్రకు నూరేళ్లు నీకు వెయ్యేండ్లు మముగన్న తల్లికి నిండా నూరేళ్లు అంటూ బొడ్డెమ్మ తో పాటు ముందు రోజు వాడిపోయిన పూలను కూడా చెరువులో నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో బొడ్డెమ్మ ఊరేగింపు కార్యక్రమం గ్రామములో ప్రతి ఒక్కరు తిలకించి బొడ్డెమ్మ తల్లిని దర్శించుకుని ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పని మాధవి పని రమ్య. పని శ్యామల పని నక్షత్ర జక్కుల రాజేశ్వరి ఇట్టవేణి స్వరూప కొట్టూరి పద్మ దెబ్బట లత పలకల మధుర అమ్మ రాపర్తి మల్లమ్మ దాసి సరోజన నల్లగోని రమ నల్లగోని పల్లవి మార్క మమత నల్లగొని స్వప్న. పబ్బ సుగుణ కోత్తిరెడ్డి లలిత. బొంగోని కవిత తోటపల్లి రాజమ్మ తోటపల్లి శిరీష నాగపురి సరోజన శ్రీమంతుల రమ. మాటూరు దేవేంద్ర రాపర్తి పెద్దమల్లక్క మూల రజిత మూల ఉమామహేశ్వరి పని వైష్ణవి నల్లగొని మనిషా నల్లగొని సన జక్కుల పద్మ వెనిశెట్టి కవిత నాగపూరి సాంబ పలకల జయ బొంగోని సాంబలక్ష్మి బొంగుని స్వప్న బొంగుని కమల తో పాటు గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు

## నేటి నుండి ఎంగిలి బతుకమ్మ సంబరాలు



ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 20(అక్షరం న్యూస్)
తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచిన బతుకమ్మ సంబరాలు నేటినుండి నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా ప్రారంభం కానున్నాయి. ఈసారి ఉత్సవాలను అంగరంగ వైభవంగా జరుపుకుంటారు వివిధ గ్రామాలలో ఉన్న దేవాలయ ప్రాంగణంలో అదేవిధంగా విశాలమైన ప్రదేశాలలో తొమ్మిది రోజులుబతుకమ్మ వేడుకలు ఉత్సాహంగా జరుపుకుంటారు మహిళలు సాంప్రదాయ దుస్తుల్లో పాల్గొని, పుష్పాలతో బతుకమ్మలను పేర్చి, ఆడిపాడుతూ నృత్యాలతో సందడి చేస్తారుచారిత్రక ప్రదేశాలు, ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, వారసత్వ కట్టడాలు, పర్యాటక ప్రాంతాల్లో తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ సంబరాలు ఉత్సాహంగా కొనసాగుతాయి . ప్రకృతితో మమేకమైన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల ఔన్నత్యాన్ని బతుకమ్మ ప్రపంచవ్యాప్తంగా ప్రతిష్ట అని అంటారు బతుకమ్మ సంబరాలు ఘనంగా చేసుకోవడానికి మహిళలు ఆడబిడ్డలు సంబరంగా తల్లి గారి ఇంటికి చేరుకొని బతుకమ్మ ఆటలు వాడుకొని ఎంతో సంతోష పడతారు ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో అనేక రంగుల కల ఉట్టిపడుతుంది పూర్వ బతుకమ్మ పండుగ ఊరంతా మహిళల సందడి ఇదే బతుకమ్మ అంటే తొమ్మిది రోజులు ఎంగిలి పూల బతుకమ్మ పాడిన తర్వాత సద్దుల బతుకమ్మతో పూర్తవుతుంది

## రేవంతన్నా సహారా సద్వినియోగం చేసుకోండి... రాష్ట్ర మైనార్టీ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / సెప్టెంబర్ 20/ అక్షరం న్యూస్ –
రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డినాయకత్వం లో మైనార్టీల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని, సీఎం కొత్తగా మైనార్టీ ల కోసం పథకాలు ప్రారంభించారని, రాష్ట్ర మైనార్టీ నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి తెలిపారు 'ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన' పేరుతో.. ఒంటరి మహిళలు, వితంతువులకు రూ. 50వేలు ఆర్థిక సాయం ఈ పథకం ద్వారా అందిస్తారని వివరించారు..ఈ పథకం కింద వితంతువులు, విడాకులు పొందిన మహిళలు, అనాథలు, అవివాహిత మహిళలకు రూ. 50,000 సహాయం అందిస్తారు. వారు చిన్నచిన్న వ్యాపారాలు ప్రారంభించడానికి, స్వయం ఉపాధి కల్పించుకోడానికి ఇది ఉపయోగపడతాయన్నారు. 'రేవంతన్నా కా సహారా' కింద ఫకీర్, దూదేకుల వంటి వెనుకబడిన మైనారిటీ వర్గాలకు రూ.లక్ష గ్రాంట్ తో మోపెడ్స్ అందిస్తారని వివరించారు వారు తమ జీవనోపాధిని మెరుగుపర్చుకోవడానికి ఈ పథకం సహాయపడుతుంది. ఈ పథకాలకు రూ.30కోట్లు నిధులు కేటాయించారు. రిజిస్ట్రేషన్ సెప్టెంబర్ 19, 2025 నుంచి అక్టోబర్ 6, 2025 వరకు జరుగుతుంది అని %ష్ట్రజూం:ౌ/స్త్రశీఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేయాలన్నారు . ఈ పథకాలకు అక్టోబర్ 6 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.

## అనారోగ్యంతో రికార్డ్ అసిస్టెంట్ మృతి



కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 20/అక్షరం న్యూస్:
జమ్మికుంట పట్టణంలోని గణేష్ నగర్ లో నివాసం ఉంటున్న గూడెపు రమేష్ (40) ఆరోగ్యంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వివరాల్లోకి వెళితే జమ్మికుంట పట్టణానికి చెందిన గూడెపు రమేష్ జమ్మికుంట తహశీల్దార్ కార్యాలయంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయాంలో వీఆర్ఏగా పని చేసి వీఆర్వోగా పదోన్నతి పొందారని, అప్పటినుండి తహసిల్దార్ కార్యాలయంలో వీఆర్వోగా విధులు నిర్వహిస్తూ బదిలీపై కమలాపూర్ మండలం మర్రిపల్లిగూడెం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో రికార్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నారని గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రోజున మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రమేష్ కు భార్య ఒక కూతురు ఉన్నట్లు మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం పరంగా ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరారు.

## సైదాబాద్ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులకు ఘన సన్మానం



కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 20/అక్షర న్యూస్:
జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జమ్మికుంట మండల ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపిక అయినా బి.స్వప్న ను మండల్ టి ఎల్ ఏం మేళాలో ఉత్తమ ప్రదర్శన కనబర్చిన అనూష ను పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ఉపాధ్యాయ బృందం, పిల్లలు పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయులు చాలా చక్కగా పనిచేస్తున్నారని అన్నారు. పాఠశాల బృందం తరపున సన్మానం పొందిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. ప్రధాన ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఉపాధ్యాయులకు స్వేచ్ఛ వాతావరణం లో పిల్లలకు తరగతులను బోధించే వెసులుబాటు కల్పిస్తున్న ప్రధానోపాధ్యాయులకు మరొకసారి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగయ్య, ఉపాధ్యాయ బృందం రామ్ రెడ్డి ,జయ ,స్వప్న ,అనూష మరియు పిల్లలు పాల్గొన్నారు.

## హృదయపూర్వకత అనే భావంతో చదవాలి

- పైడిపల్లి శంకర్



ఓదెల/పెద్దపల్లి సెప్టెంబర్ 20(అక్షరం న్యూస్)
ఓదెల జూనియర్ కళాశాలలో హెల్త్ ప్రోగ్రాం కింద ధ్యానం మరియు హృదయపూర్వకత ఎలా ఉండాలి కాలేజీలో ఎలా మెదలాలి అనే దానిపైఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ ఆదేశాల మేరకు, స్థానిక జూనియర్ కళాశాలలో హెల్ప్ ప్రోగ్రాం కింద ధ్యానం %–% హార్ట్?ఫుల్‌నెస్ మెడిటేషన్ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ సకినాల అమరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్టూడెంట్ కౌన్సెలర్ పైండ్ల శంకర్ హాజరయ్యారు సందర్భంగా శంకర్ విద్యార్థులకు హార్ట్?ఫుల్‌నెస్ ధ్యానం ప్రాముఖ్యతను వివరించి, ప్రతిరోజు ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని తెలిపారు. అదేవిధంగా హృదయ పూర్వకత అనేది స్నేహంలో నిజాయితీ విశ్వాసం నిస్వార్థం తో మద్దతు కలుగుతుందని ఒకరి కష్టసుఖాల్లో ఒకరు తోడుగా నిలిచి షరతులు లేకుండా ఒకరినొకరు అర్థం చేసుకుంటూ నిజాయితీతో మెలగడమే హృదయ పూర్వకత అని అన్నారు స్నేహం పూర్వకత నిజాయితీ మరియు విశ్వాసం నిజమైన స్నేహితులు ఒకరితో ఒకరు నిజాయితీగా ఉండాలని ఒకరిపై ఒకరు నమ్మకం కలిగి ఉండాలని ఎలాంటి షరతులు లేకుండా మంచి హృదయంతో స్నేహంగా ఉంటూ ఒకరి కష్టాలను ఒకరు పంచుకుంటూ చదువులో రాణిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు యువత చెడు మార్గములకు వెళ్లి తన జీవితాలను అంధకారంలోకి నెట్టుకోవద్దని సూచించారుఈ కార్యక్రమంలో అధ్యాపకులు,విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని అనుభవాన్ని పొందారు. ప్రిన్సిపాల్ అమరేందర్ విద్యార్థుల సమగ్రాభివృద్ధి కోసం ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

## సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపాలు తెలంగాణ రాష్ట్ర పండుగలు

- జమ్మికుంట మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ స్వప్న కోటి.
- బొడ్డెమ్మ నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొన్న వైస్ చైర్మన్



కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 20/అక్షరం న్యూస్:
జమ్మికుంట మున్సిపల్ పరిధిలో కొత్తపల్లి ఏరియాలో బొడ్డెమ్మ నిమజ్జనం సందర్భంగా ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ మాజీ వైస్ చైర్పర్సన్ దేశిని స్వప్న కోటి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని గత 40 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న విజయలక్ష్మికి ఇందులో పాల్గొన్న సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించినారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపాలు తెలంగాణ రాష్ట్ర పండుగలు అని అన్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ తెలంగాణ పండుగలను గొప్పగా జరుపుకుంటూ ప్రజల మహిళా సోదరీమణులు కలిసి మెలిసి ఒకరిని ఒకరు గౌరవించుకుంటూ గొప్పగా జరుపుకుంటూ బొడ్డెమ్మ కార్యక్రమాన్ని పూలతో అలంకరించి ప్రతిరోజు ప్రసాదాలతో ఆటపాటలతో తొమ్మిది రోజులు గొప్పగా జరుపుకొని నిమజ్జనం చేస్తున్న సందర్భంగా మహిళా సోదరిమల అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాలుగో వార్డ్ మాజీ కౌన్సిలర్ ఎలగందుల సరూప శ్రీహరి, పిట్టల శ్వేతా రమేష్. రాధా సదానందం, నాయకులు పంజాల అజయ్, కందారపు రాజేష్, ఓజ్జా శీను, రామచంద్రం, సంపత్, అఖిల్, సునీల్,ఖలీల్, .పట్టణ పుర ప్రముఖులు మహిళా సోదరీమణులు పాల్గొన్నారు.

## కొత్తగా వీధి వ్యాపారులను గుర్తింపు..

- వారిని ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లాలని.
- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్



కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 20/అక్షరం న్యూస్: జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని వీధి వ్యాపారులను గుర్తించి వారిని ఆర్థికంగా ఆదుకోవాలని మెప్మా యం డి ఆదేశాల మేరకు శనివారం పట్టణంలోని వార్డులలో ఉన్న వీధి వ్యాపారులుగా ఉన్న వారిని గుర్తించి, వారికి లోన్ అందించాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మెప్మా సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ వీధి వ్యాపారులు ఆర్థికంగా ఎదగడానికి లోన్ తీసుకుని చెల్లిస్తు, వారు చిన్న షాప్ ల నుండి పెద్ద షాప్ ల వరకు ఎదగాలని ఆయన అన్నారు. మెప్మా సిబ్బంది లోన్ అందించే అవకాశం ఉన్నందున వీధి వ్యాపారులు దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది జ్యోతి, మంజుల, దేవేంద్ర, విజయ, సరళ, మాలతి, అభేద భాను, రజితలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..

- నియోజకవర్గ ప్రజల కోసం నిరంతం పని చేస్తున్నాం..
- ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు పంపిణీలో రాష్ట్రంలో పెద్దపల్లి ప్రత్యేక స్థానం..
- ప్రజలందరూ ప్రభుత్వ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలి..
- పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు




పెద్దపల్లి ప్రతి నిధి సెప్టెంబర్ 20 అక్షరం న్యూస్‌బీ

పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని నందన గార్డెన్స్ లో పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలోని 820 మంది సీ.ఎం.ఆర్.ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయనిది) లబ్ధిదారులకు రూ.2,64,06,900/- (రెండు కోట్ల అరవై నాలుగు లక్షల ఆరు వేల తొమ్మిది వందలు) విలువ గల చెక్కులను మరియు పెద్దపల్లి మండల మరియు పట్టణానికి సంబంధించిన 133 మంది కళ్యాణ లక్ష్మి %d% షాది ముబారక్ లబ్ధిదారులకు రూ.1,33,15,428/- (ఒక కోటి ముప్పై మూడు వేల పదిహేను వేల నాలుగు వందల ఇరవై ఎనిమిది) విలువ గల చెక్కులను స్థానిక తహసీల్దార్, స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు గారు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 820 మంది లబ్ధిదారులకు రూ.2.64 కోట్ల రూపాయల విలువ గల చెక్కులను మరియు పెద్దపల్లి మండలం, పట్టణానికి సంబంధించిన 133 మంది లబ్ధిదారులకు రూ.1.33 కోట్ల విలువ గల చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేయడం జరిగిందని పేద ప్రజల ఆనందమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గాన్ని అగ్రగామిగా నింపేందుకు అహర్నిశలు కష్టపడుతున్నామని తెలిపారు. ప్రవేటు ఆసుపత్రులకు ధీటుగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యసేవలను అందిస్తుందని ప్రభుత్వ ఆసుపత్రి సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి పిలునిచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ మరియు మేము నిరంతరం పని చేస్తున్నామని గుర్తు చేశారు. కోట్ల రూపాయలను వెచ్చించి అధునాతన హంగులతో ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకలకు ఆధునీకరణ చేస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకునే వారికి అన్ని రకాల సౌకర్యాలను తమ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేశామని ప్రజలందరూ స్వేచ్ఛగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రభుత్వ ఆసుపత్రులపై దృష్టి సారించి వాటిని అభివృద్ధి పరుస్తున్నారని ప్రజలందరూ ప్రభుత్వ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పెద్దపల్లి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి తహసీల్దార్ రాజయ్య, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప, మినుపాల ప్రకాష్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు మరియు తదితరులు పాల్గొన్నారు.




## మున్సిపాలిటీ కమిషనర్ ని మర్యాద పూర్వకంగా ను కలిసిన జాటోత్ హరీష్ నాయక్



మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 20/అక్షరం న్యూస్:-కేసముద్రం మున్సిపాలిటీ కమిషనర్ రాజేశ్వరరావు కి శాలువాగప్పి మర్యాద పూర్వకముగా కలిసి కృతజ్ఞత తెలుపుతూ పుట్టినరోజు జరుపుకుంటున్న పిఎసిఎస్ సింగిల్ విండో వైస్ చేర్మెన్ అల్లం నాగేశ్వర్ రావు కి శాలువా కప్పి స్వీట్ తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాటోత్ హరీష్ నాయక్ టిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు భూమాటి పురుషోత్తం,శీలం సత్యనారాయణ తరాల సుధాకర్,అయూబ్ ఖాన్, తరాల వెంకన్న, కేతిరి ఉప్పలయ్య,మున్సిపాలిటీ వార్డ్ ఆఫీసర్ అన్సారీ, జూనియర్ అసిస్టెంట్ కుమార్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆస్కార్ రేసులో పలు తెలుగు చిత్రాలు



ప్రపంచ వ్యాప్తంగా ఆస్కార్ అవార్డులకు ఉండే క్రేజ్ ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. సినిమా రంగం, కళా రంగంలో ఉన్న ప్రతీ ఒక్కరూ ఆస్కార్ తాకాలనే కోరిక ఉంటారు. కానీ ఆస్కార్ దక్కడం అంటే మామూలు విషయం కాదు. ఇక మన దేశం నుంచి ప్రతీ ఏడాది ఆస్కార్ కోసం చాలానే చిత్రాలు పోటీ- పడుతుంటాయి. కానీ అది అంత సులభం కాదు. అయితే.. ఆస్కార్ రేసులో తెలుగు చిత్రాలు పోటీ-పడనున్నాయి. తెలుగు సినిమా ఇండస్ట్రీ నుంచి సంక్రాంతికి వస్తున్నాం, కన్నప్ప, పుష్ప 2, గాంధీ తాత చెట్టు-, కుబేర సినిమాలు ఆస్కార్‌కి ఎంపికయ్యాయి. 2025 ఆస్కార్ అవార్డులకు భారత్ తరపున అధికారిక నామినేషన్ పొందాయి. ఇప్పటికే ఈ చిత్రాలు భారీ రికార్డులు సాధించాయి. ఎఫ్ 2,ఎఫ్ 3 వంటి సూపర్ హిట్స్ తర్వాత విక్టరీ వెంకటేశ్, అనిల్ రావిపూడి కాంబినేషన్ లో తెరెకెక్కిన చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం'. పక్కా ఫ్యామిలీ ఎంటర్ -టైనర్ గా తెరకెక్కిన ఈ సినిమాలో ఐశ్వర్య రాజేశ్, మీనాక్షి చౌదరి కథానాయికలుగా నటించారు. సంక్రాంతి కానుకగా జనవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టింది. వెంకటేశ్, ఐశ్వర్య, మీనాక్షిల నటనతో పాటు- బుల్లిరాజు కామెడీ ఈ సినిమాకు హైలెట్ గా నిలిచింది. దీంతో సంక్రాంతికి వస్తున్నాం సినిమా రూ. 300 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. అల్లు అర్జున్ హీరోగా భారీ అంచనాలతో రూపొందించిన పుష్ప సెకండ్ పార్ట్ సినిమా గత ఏడాది డిసెంబర్ 5వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. పుష్ప ది రూల్ పేరుతో ఈ సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. పుష్ప ది రైజ్ రిలీజ్ అయినప్పుడే సెకండ్ పార్ట్ పుష్ప ది రూల్ ఉంటుందని ప్రకటించారు. అలా ప్రకటించిన దాదాపు మూడేళ్ల తర్వాత ఈ సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. సుకుమార్ దర్శకత్వంలో మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిన ఈ సినిమా మంచి టాక్ తెచ్చుకోవడమే కాదు కలెక్షన్స్ కూడా ఒక రేంజ్ లో తెచ్చుకుంది. అయితే సినిమా రిలీజ్ అయిన నెల తరువాత మరో 20 నిమిషాల నిడివి పెంచుతూ సినిమా యూనిట్ మరొక వర్షన్ రీలోడేడ్ అంటూ రిలీజ్ చేసింది. ఇది ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది.



## చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నవోదయ ఎంట్రన్స్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం



కాల్వశ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, సెప్టెంబర్ 20 అక్షరం న్యూస్: మండలంలోని ఉషన్నపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు నవోదయ ఎంట్రన్స్ పుస్తకాలు కావాలని ప్రధానోపాధ్యాయులు ఈర్ల సమ్మయ్య ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు డాక్టర్ ఏగోలపు సదయ్య గౌడ్ ని సంప్రదించారు. వెంటనే స్పందించిన ట్రస్టు అధ్యక్షుడు డాక్టర్ ఏగోలపు సదయ్య గౌడ్ శనివారం కాల్వశ్రీరాంపూర్ మండలం ఉషన్నపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు వచ్చి విద్యార్థులకు నవోదయ పుస్తకాలను అందజేశారు.ట్రస్టు అధ్యక్షుడు డాక్టర్ ఏగోలపు సదయ్య గౌడ్ మాట్లాడుతూ బంగారు భవిష్యత్తుకు విద్య చాలా అవసరం.ఆర్థిక కారణాల వల్ల నిరుపేద కుటుంబాలకు చదువులు భారం కాకూడదని ,భవిష్యత్ తరాలకు ఉన్నత విద్యను అందించినట్లయితే నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపాలని నిరుపేద విద్యార్థుల చదువుల కోసం మా ట్రస్టు ఆధ్వర్యంలో సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. అందులో భాగంగానే ఈరోజు మట్టిలో మాణిక్యాలు అయినా విద్యార్థులకు నవోదయ బుక్స్ అందజేయడం జరిగింది అన్నారు. ఇట్టి కార్యక్రమానికి మానవత దృక్పథంతో వెంటనే స్పందించి నవోదయ బుక్స్ అందజేసిన ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు ఏగోలపు సదయ్య గౌడ్ కి ప్రధానోపాధ్యాయులు ఈర్ల సమ్మయ్య ఉపాధ్యాయినులు కోనకటి శ్రీవాని,బండారి స్రవంతి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కూస రాజు,గుడ్ల నరేష్, మెడిద సంజీవరెడ్డి, మంద తిరుపతి, పెండ్లి సాయికిరణ్, కూస చిన్న రాజు,ఎర్ర రాజిరెడ్డి మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఓజీలో పవర్‌ఫుల్ రోల్‌లో శ్రియారెడ్డి

టాలీవుడ్ స్టార్ యాక్టర్ పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న పాన్ ఇండియా గ్యాంగ్ స్టర్ డ్రామా ఓజీ. సుజిత్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రంలో ప్రియాంకా అరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. ఇమ్రాన్ హష్మీ, అర్జున్ దాస్, ప్రకాశ్ రాజ్, శామ్, శ్రియా రెడ్డి కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీలో శ్రియారెడ్డి వన్ ఆఫ్ ది కీ రోల్ పోషిస్తుండగా.. డైరెక్టర్ సుజిత్ ఈ భామ కోసం ఎలాంటి పాత్రను రెడీ చేశాడోనని ఇప్పటికే మూవీ లవర్స్ తెగ చర్చించుకుంటున్నారు. అభిమానుల క్యూరియాసిటీ-కి తెరదించుతూ శ్రియా రెడ్డి రోల్‌పై క్లారిటీ- ఇచ్చేశారు మేకర్స్. తాజాగా ఓజీ నుంచి శ్రియా రెడ్డి ఫస్ట్ లుక్ పోస్టర్‌ను షేర్ చేశారు. ఓజీలో ఈ బ్యూటీ- గీత పాత్రలో కనిపించనుండగా.. చీరకట్టు-లో ఉన్న శ్రియారెడ్డి కోపంతో తుపాకి ఎక్కుపెట్టడం చూడొచ్చు. ఇంతకీ గీత తుపాకి ఎవరిపైకి ఎక్కుపెట్టిందనేది సస్పెన్స్ నెలకొంది. ఈ విషయంపై క్లారిటీ- రావాలంటే మరో 5 రోజుల దాకా వెయిట్ చేయాల్సిందే. ఓజీతో బాలీవుడ్ యాక్టర్ ఇమ్రాన్ హష్మీ టాలీవుడ్ డెబ్యూ ఇస్తున్నాడు. ఇటీవలే ఓజీ నుంచి అర్జున్ దాస్ క్యారెక్టర్ పోస్టర్‌ను కూడా విడుదల చేశారు మేకర్స్. బాక్సింగ్ ప్రిపరేషన్‌లో ఉన్న అర్జున్ దాస్ ఇం-టె-న్స్ పోస్టర్ నెట్టింట హల్ చల్ చేస్తోంది. డీవీవీ ఎంటర్-టైన్‌మెంట్స్‌పై డీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి నిర్మిస్తున్నారు. ఓజీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఓజీ సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా తెలుగుతోపాటు- పలు భారతీయ భాషల్లో విడుదల కానుంది. ఈ మూవీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

## ప్రకృతిని ఆరాధించే గొప్ప పండుగ బతుకమ్మ

- మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతారెడ్డి
- ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో బతుకమ్మ ఉత్సవం



పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 20 అక్షరం న్యూస్

తెలంగాణలో బతుకమ్మ పండుగను చాలా వైభవంగా జరుపుకుంటారని, ప్రకృతిని ఆరాధించే గొప్ప పండుగని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమత రెడ్డి అన్నారు. శనివారం పెద్దపల్లి పట్టణంలోని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో సందడిగా ఏర్పాటుచేసిన ట్రినిటీ ఇంజనీరింగ్ బతుకమ్మ ఉత్సవ వేడుకలకు మాజీ మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ దాసరి మమత రెడ్డి అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో బతుకమ్మ పండుగకు చాలా ప్రత్యేకత ఉందని, మహిళలకు చాలా విశిష్టమైన దని తెలిపారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని పండుగలను చాలా వైభవంగా నిర్వహించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా కష్టపడి చదివి ఏర్పరచుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. కష్టపడే వారికి విజయం ఎల్లప్పుడూ వెంబడి ఉంటుందని తెలిపారు ట్రినిటీ విద్యాసంస్థల్లో అందిస్తున్న విద్యా విధానం చాలా ఆదర్శమైనదని ప్రముఖంగా విద్యాసంస్థల అధినేత మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి దృఢ సంకల్పం చాలా ఆదర్శనీయమని కొనియాడారు అనంతరం అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ ట్రినిటీలో సాంస్కృతి సంప్రదాయం పాటించడం ఒక గొప్ప ఆనవాత్యాన్ని ఈ సంవత్సరం కూడా బతుకమ్మ పండుగను వైభవంగా జరుపుకుంటున్నాం అన్నారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ మనీ గణేష్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సురేష్, హెచ్ ఓ డిలు, డాక్టర్ ఆరిఫ్, ప్రభాకర్, పద్మిని, స్వాతి, లక్ష్మి మరియు ఉపాధ్యాయులు రాజిరెడ్డి, వంశీ తదితరులు పాల్గొన్నారు

# నాగార్జున శివ..మూవీ రీరిలీజ్



కొన్ని సినిమాలు ఎప్పటికీ ప్రేక్షకుల మదిలో గుర్తుండిపోతాయి. వాటిలోని సన్నివేశాలు ఎప్పటికీ ట్రెండింగ్‌లో ఉంటుంటాయి. అలాంటి వాటిలో ఒకటి 'శివ'. అగ్ర కథానాయకుడు నాగార్జున హీరోగా రాంగోపాల్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం మరోసారి అలరించేందుకు సిద్ధమైంది. అక్కినేని నాగేశ్వరరావు జయంతి సందర్భంగా నాగార్జున దీని రీ రిలీజ్ తేదీని ప్రకటించారు. నవంబర్ 14న ఈ సినిమా 4కే వెర్షన్‌లో విడుదల కానున్నట్లు- తెలిపారు. 1989లో అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై 'శివ' విడుదలై టాలీవుడ్‌లో చరిత్ర సృష్టించింది. 'శివ' సినిమాకు ముందు దీని తర్వాత అనేంతగా ప్రభావం చూపింది. దీని రీరిలీజ్ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ.. 'కొన్ని సినిమాలు తరాలు మారినా నిత్యనూతనంగానే ఉంటాయని నాన్న అనేవారు. అలాంటి చిత్రాల్లో 'శివ' కూడా ఒకటి. ఇప్పుడీ సినిమాను 4కేలో రిలీజ్ చేయడం ఎంతో ఆనందంగా ఉంది. ఆయనకు ఇది మా నివాళి' అని తెలిపారు. మాఫియా నేపథ్యంలో కాలేజీ కుర్రాళ్ల మధ్య జరిగే రాజకీయాలపై ఈ సినిమా రూపొందింది. నాగార్జున సరసన అమల నటించిన ఈ చిత్రంలోని పాటలు నేటికీ -ట్రె-ండింగ్‌లో ఉన్నాయి.

# సూర్యకుమార్ బ్యాటింగ్‌కు ఎందుకు రాలేదు?



భారత్ – ఒమన్ మధ్య ఆసియా కప్‌లో లీగ్ దశ చివరి మ్యాచ్ జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత జట్టు మొదట బ్యాటింగ్ ఎంచుకుంది. భారత బ్యాట్స్‌మెన్‌లు ఫోర్లు, సిక్సర్‌లతో చెలరేగిపోయారు, కానీ ఒమన్ బౌలర్లు భారత్ వికెట్లను వరుసగా కూల్చారు. ఒమన్ భారత్ ఆటగాళ్లలో ఎనిమిది మందిని పెవిలియన్‌కు పంపింది. అయితే పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో మూడో స్థానంలో బ్యాటింగ్ చేయడానికి వచ్చిన భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, ఒమన్‌తో జరిగిన మ్యాచ్‌లో బ్యాటింగ్ ప్యాడ్‌లు ధరించి కూర్చున్నాడు, కానీ భారత్ 8 వికెట్లు కోల్పోయిన తర్వాత కూడా బ్యాటింగ్ చేయడానికి రాలేదు. టాస్ సమయంలో మొదట బ్యాటింగ్ ఎంచుకోవడానికి గల కారణాన్ని భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ వివరించారు. టాస్ గెలిచిన తర్వాత సూర్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, 'ఈ టోర్నమెంట్‌లో గత రెండు మ్యాచ్‌లలో మాకు మొదట బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. అందుకే ఒమన్‌తో జరిగే మ్యాచ్‌లో మేము మొదట బ్యాటింగ్ చేయాలనుకుంటున్నాము'. కెప్టెన్ మాట్లాడుతూ, 'బ్యాటింగ్ చేయడం ద్వారా మేము జట్టు బ్యాటింగ్ సామర్థ్యాన్ని కూడా చూడాలనుకుంటున్నాము'. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ పూర్తిగా ఫిట్‌గా ఉన్నారు, కేవలం భారత జట్టులోని ఆటగాళ్లందరి బ్యాటింగ్‌ను చూడటానికి అతను మైదానం వెలుపల కూర్చున్నాడు. భారత బ్యాట్స్‌మెన్‌లు పరుగులు చేసినప్పటికీ, ఒమన్ బౌలర్లు వికెట్లు తీస్తూనే ఉన్నారు. భారత్ మొదటి వికెట్ 6 పరుగుల వద్ద రెండో ఓవర్లోనే పడిపోయింది. శుభ్‌మన్ గిల్ కేవలం 5 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. ఆ తర్వాత దూకుడుగా ఆడుతున్న అభిషేక్ శర్మ 38 పరుగుల వద్ద అవుట్ అయ్యాడు. ఈ రోజు మ్యాచ్‌లో సంజు శాంసన్ భారత్ తరఫున అత్యధిక పరుగులు చేశాడు. శాంసన్ 45 బంతుల్లో 56 పరుగులు చేసి అర్ధ సెంచరీ సాధించాడు. అక్షర్ పటేల్ 26 పరుగులు, తిలక్ వర్మ 29 పరుగులు, హర్షిత్ రాణా 13 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచారు. ఈ సమయంలో భారత్ వికెట్లు పడుతున్నప్పటికీ, సూర్యకుమార్ యాదవ్ మైదానం వెలుపల కూర్చుని మ్యాచ్ చూస్తూనే ఉన్నాడు. ఓపెనర్లు అభిషేక్ శర్మ – శుభ్‌మాన్ గిల్ నుంచి భారీ ఇన్నింగ్స్ ఆశించారు అభిమానులు. కానీ అనుకున్నట్లుగా జరగలేదు. అయితే, డిఫెండింగ్ ఛాంపియన్లు చివరికి పుంజుకున్నారు. 20 ఓవర్లు ముగిసే సమయానికి 8 వికెట్లు కోల్పోయి మొత్తం 188 పరుగులకు చేరుకుంది. మొదట్లోనే అభిషేక్ శర్మ, శుభ్‌మాన్ గిల్ ఒమన్‌కు చెందిన అహ్మద్ షకీల్ చేతికి చిక్కారు. ఫైసల్ షా రెండో ఓవర్‌లో శుభ్‌మన్ గిల్ ఆఫ్ స్టంప్‌ను పడగొట్టాడు. అయితే, సంజు శాంసన్, అభిషేక్ శర్మ ఇన్నింగ్స్‌కు చక్కదిద్దే ప్రయత్నం చేశారు. స్థిరమైన రేటుతో పరుగులు బౌండరీలు కొట్టారు. పవర్ ప్లే ముగిసే సమయానికి స్కోరు 60–1.15 బంతుల్లో 38 పరుగులు చేసిన అభిషేఖ్ నిష్క్రమించాడు. తర్వాత వచ్చిన హార్దిక్ పాండ్యా ఒకే ఒక్క పరుగు చేసి అవుట్ అయ్యాడు. అయితే, అక్షర్ పటేల్ (13 బంతుల్లో 26) తిలక్ వర్మ (18 బంతుల్లో 29) స్కోరు బోర్డును ముందుకు నడిపించారు. సంజు శాంసన్ మరో ఎండ్‌లో గోడలా నిలబెట్టాడు (అతను 44 పరుగుల వద్ద ఉన్నప్పుడు క్యాచ్‌ను వదిలేశారు), హాఫ్ సెంచరీ చేశాడు. జట్టు 180o స్కోరును సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. 18వ ఓవర్‌లో 56 పరుగులు చేసిన తర్వాత అతను నిష్క్రమించాడు.

# వంద వికెట్ల క్లబ్బులో అర్షదీప్



భారత పేసర్ అర్షదీప్ సింగ్ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. భారత్ తరపున వంద టీ20 అంతర్జాతీయ వికెట్లు తీసిన తొలి బౌలర్ గా నిలిచాడు. శుక్రవారం అబుధాబిలో ఒమన్ తో జరిగిన మ్యాచ్ లో తన ఈ ఘనత సాధించాడు. కేవలం 64వ మ్యాచ్ లోనే ఈ మైలురాయిని చేరుకున్న అర్షదీప్.. అత్యంత వేగవంతంగా ఈ మార్కును చేరుకున్న తొలి పేసర్ గా రికార్డులకెక్కాడు. అతనికంటే ముందు అత్యంత వేగంగా రషీద్ ఖాన్ (ఆఫ్ఘనిస్తాన్), వనిందు హసరంగా (శ్రీలంక) మాత్రమే ఈ మైలురాయిని చేరుకున్నారు. వీరిద్దరూ స్పిన్నర్లు కావడం విశేషం. ఒమన్ బ్యాటర్ వినాయక్ శుక్లాను ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్లో ఔట్ చేసి, ఈ మైలురాయిని అర్షదీప్ చేరుకోవడం విశేషం. నిజానికి ఈ ఏడాది ప్రథమార్థంలోనే 99 వికెట్ల మైలురాయిని చేరుకున్న అర్షదీప్.. వందో వికెట్ ను చేరడానికి సుదీర్ఘకాలం వెయిట్ చేశాడు. ఫిబ్రవరిలో ముగిసిన ఇంగ్లాండ్ తో టీ20 సిరీస్ తర్వాత భారత్.. మళ్లీ టీ20 మ్యాచ్ లు ఆడకపోవడమే దీనికి కారణం. ఈ సిరీస్ ముగిశాక, ఇంగ్లాండ్ తో వన్డే సిరీస్, ఆ తర్వాత ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ, ఐపీఎల్, ఇంగ్లాండ్ లో భారత పర్యటన తదితర కారణాలతో ఇండియా పొట్టి ఫార్మాట్ లో ఆడలేదు. ఇటీవల ప్రారంభమైన ఆసియాకప్ తోనే తిరిగి పొట్టి ఫార్మాట్ ను భారత్ మొదలు పెట్టింది. అయితే పాకిస్తాన్, యూఏఈలతో జరిగిన మ్యాచ్ లో అర్షదీప్ కు తుదిజట్టులో అవకాశం రాకపోవడంతో, తను ఒమన్ తో మ్యాచ్ వరకు వెయిట్ చేయాల్సి వచ్చింది. నిజానికి వంద వికెట్ల క్లబ్బులో అర్షదీప్ కంటే ముందు ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా లేదా స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా చేరతాడని ఒక దశలో అనిపించింది. ఒమన్ తో మ్యాచ్ కు ముందు పాండ్యా ఖాతాలో 95 వికెట్లు ఉండగా, బుమ్రా ఖాతాలో 92 వికెట్లు ఉన్నాయి. అయితే వీరిద్దరూ ఈ ఫార్మాట్లో రెగ్యులర్ గా ఆడుతుండటం, అర్షదీప్ బెంచ్ కే పరిమితం కావడంతో వంద వికెట్ల క్లబ్బులో తను చేరడంపై సందేహాలు నెలకొన్నాయి. ఏదేమైనా ఒమన్ తో మ్యాచ్ లో తను ఈ అనిశ్చితికి తెరదించాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే ఒమన్ పై ఇండియా చెమటోడ్చి నెగ్గింది. అంతకుముందు అబుధాబి వేదికగా శుక్రవారం జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ గెలిచి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 188 పరుగులు చేసింది. వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ స్టన్నింగ్ ఫిఫ్టీ (45 బంతుల్లో 56, 3 ఫోర్లు, 3 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. అనంతరం ఛేజింగ్ లో అద్భుత బ్యాటింగ్ ప్రదర్శన కనబర్చిన ఒమన్.. ఓవర్లన్నీ ఆడి 4 వికెట్లకు 167 పరుగులు మాత్రమే చేసి, ఓడిపోయింది.

## దీపిక తాజా కామెంట్స్

కల్కి గుంచేసిన ..నెట్టింట వైరల్




ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారిన దీపిక.. తన తాజా పోస్ట్‌తో మరోసారి వైరల్‌గా మారారు. భారీ ప్రాజెక్ట్ 'కల్కి 2' నుంచి ఆమెను తొలగించడంపై రకరకాల కామెంట్స్ వినిపిస్తోన్న నేపథ్యంలో నటి తాజాగా ఇన్‌స్టాలో ఓ పోస్ట్ పెట్టారు. బాలీవుడ్ అగ్ర కథానాయకుడు షారుక్ ఖాన్‌తో కలిసి ఆమె ఆరో సినిమా చేయడం గురించి ఆనందం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా షారుక్ తనకు నేర్పిన పాఠం గురించి ప్రస్తావించారు. అయితే ఆమె పరోక్షంగా 'కల్కి 2' గురించే మాట్లాడారని సోషల్ మీడియాలో నెటిజన్లు చర్చించుకుంటున్నారు. 18 ఏళ్ల క్రితం 'ఓం శాంతి ఓం' సినిమా చేస్తున్నప్పుడు నాకు షారుక్ కొన్ని పాఠాలు నేర్పారు. సినిమాతో మనం ఏం నేర్చుకున్నాం.. అందులో ఎవరితో చేస్తున్నామనే విషయాలే.. సినిమా విజయం కంటే ప్రాధాన్యమైన అంశాలని చెప్పారు. నేను ఆ మాటలనే పూర్తిగా నమ్ముతాను. అప్పటినుంచి నేను తీసుకునే ప్రతి నిర్ణయం వెనక ఆ పాఠాన్నే అమలుచేస్తున్నానని తెలిపారు. ఇక తాను షారుక్‌తో ఆరో సినిమాలో నటిస్తున్నట్లు–చెప్పారు. ప్రస్తుతం దీపిక కామెంట్స్ వైరల్‌గా మారాయి. షారుక్, దీపికల కాంబో 'కింగ్' సినిమా తెరకెక్కుతోంది. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వంలో ఇది రానుంది. ఇక 'కల్కి 2898 ఏడీ' సీక్వెల్‌లో దీపిక నటించడం లేదంటూ నిర్మాణ సంస్థ పోస్ట్ పెట్టడం చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఆ చిత్ర దర్శకుడు నాగ్ అశ్విన్ దీనిపై పరోక్షంగా పోస్ట్ పెట్టారు. జరిగిన దాన్ని ఎవరూ మార్చలేరు. కానీ, తర్వాత ఏం జరగాలో మీరు ఎంచుకోవచ్చని రాసుకొచ్చారు. ఈ వ్యవహారంపై దీపిక ఎలా స్పందిస్తారా అని అందరూ అనుకున్నారు.

## పాండ్యా వండర్‌ఫుల్ క్యాచ్



ఆసియా కప్ 2025లో టీమిండియా వరుసగా మూడో విజయం సాధించింది. పసికూన ఒమన్‌పై 21 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో భారత్ విపరీతమైన ప్రయోగాలు చేయడంతో కాస్త ఉత్కంఠభరిత పోరుగా మారింది. బ్యాటింగ్‌తోపాటు బౌలింగ్‌లో అందరికి ప్రాక్టీస్ లభించేలా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ప్లాన్ చేశాడు. మొదట తాను బ్యాటింగ్ కు రాకుండా ఇతర బ్యాట్స్‌మెన్లకు అవకాశం ఇవ్వగా.. ఆ తరువాత బౌలింగ్‌లో ఏకంగా ఎనిమిది మందితో బౌలింగ్ చేయించాడు. ఒమన్ ఈ మ్యాచ్‌లో ఓడిపోయినా.. అందరీ హృదయాలను గెలుచుకుంది. బౌలింగ్‌లో భారత్‌ను తక్కువ స్కోరుకే కట్టడి చేసి.. బ్యాటింగ్‌లోనూ మెరుగ్గా ఆడింది. టీమిండియా బౌలర్లకు పెద్దగా వికెట్లు ఇవ్వలేదు. ఇద్దరు బ్యాట్స్‌మెన్లు అర్ధసెంచరీలతో మెరిశారు. ఒకదశలో ఒమన్ సంచలనం సృష్టించేలా కనిపించింది. అయితే హార్ధిక్ పాండ్యా అద్భుతమైన క్యాచ్ పట్టడంతో మ్యాచ్ టర్న్ అయింది. 188 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఒమన్ ఓపెనర్లు శుభారంభం అందించారు. కెప్టెన్ జతీందర్ సింగ్ (32), అమీర్ కలీమ్ తొలి వికెట్‌కు 56 పరుగులు జోడించారు. కలీమ్ 46 బంతుల్లో ఏడు ఫోర్లు, రెండు సిక్సర్లతో 64 పరుగులు చేశాడు. వన్ డౌన్ బ్యాట్స్‌మెన్ హమ్మద్ మీర్జా (51) కూడా భారత బౌలర్లను ఇబ్బంది పెట్టాడు. ఇక చివర్లో కాస్త హైడ్రామా నెలకొనగా.. పాండ్యా మ్యాచ్‌ను మలుపుతిప్పాడు. ఒమన్ జట్టుకు 14 బంతుల్లో 40 పరుగులు అవసరం కాగా.. కలీమ్ దూకుడు మీదున్నాడు. హర్షిత్ రాణా వేసిన బంతిని భారీ షాట్ ఆడాడు. బౌండరీ లైన్ వద్ద హార్దిక్ పాండ్యా చాలా దూరం పరిగెత్తి గాలిలో ఒంటిచెత్తో సూపర్ అందుకున్నాడు. ఈ క్యాచ్‌తో ఒమన్ గెలుపు ఆశలు ఆవిరి అయ్యాయి. మ్యాచ్ పూర్తిగా భారత్ చేతుల్లోకి వచ్చేసింది. పాండ్యా అందుకున్న క్యాచ్ నెట్టింట వైరల్ అవుతోంది. ఇక టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకున్న భారత్.. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 188 పరుగులు చేసింది.

# ఇర్ఫాన్ పఠాన్, అఫ్రిదీల మధ్య మాటల యుద్ధం



పాకిస్థాన్ మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిదీ తరచూ కాంట్రవర్సీలతో వార్తల్లో నిలుస్తుంటాడు. కొంతకాలంగా టీమ్‌ఇండియా మాజీ ఆటగాడు ఇర్ఫాన్ పఠాన్?– అఫ్రిదీకి మాటల యుద్ధం నడుస్తోంది. తాజాగా మరోసారి అఫ్రిదీ అలాంటి కామెంట్సే చేశాడు. గతనెల ఇర్ఫాన్ పఠాన్ ఓ స్పోర్ట్స్ ఛానెల్?కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పాకిస్థాన్ పర్యటనలో అఫ్రిదీతో జరిగిన ఓ సంఘటన గురించి చెప్పాడు. అయితే అప్పుడు ఇర్ఫాన్ చెప్పింది అంతా అబద్ధమేనని అఫ్రిదీ విరుచుకుపడ్డాడు. 2006లో పాకిస్థాన్ పర్యటనకు వెళ్లిన సందర్భాన్ని ఇర్ఫాన్ ఆ ఇంటర్వ్యూలో గుర్తు చేసుకున్నాడు. "మేం 2006లో పాకిస్థాన్? పర్యటనకు వెళ్లాం. అప్పుడు వాళ్లు (పాక్ ప్లేయర్లు) కూడా మాతోనే కరాచీ నుంచి లాహోర్‌కు మా ఫ్లైట్‌లోనే వచ్చారు. నేను నా సీట్‌లో కూర్చొని ఉండగా నా దగ్గరకు అప్పుడే అఫ్రిది వచ్చాడు. నా తలపై చేయి వేసి నిమురుతూ. 'బాబు ఎలా ఉన్నావు?' అన్నాడు. నేను వెంటనే 'నువ్వు ఎప్పుడు నాకు తండ్రి అయ్యావు?' అని ప్రశ్నించాను. అఫ్రిది అన్ని పిల్ల చేష్టలు చేస్తారు. అతడు నాకు మిత్రుడు కూడా కాదు. ఆ తర్వాత కొన్ని అసభ్యకర పదాలు కూడా మాట్లాడాడు. నా పక్కనే అఫ్రిది, అబ్దుల్ రజాక్ సీట్లు ఉన్నాయి"అయితే అప్పుడే రజాక్ అక్కడ దొరికే కొన్ని రకాల ఫుడ్ ఐటమ్స్? గురించి నాకు? చెప్పాడు. వెంటనే నేను 'ఇక్కడ ఎక్కడైనా కుక్క మాంసం దొరుకుతుందా?' అని అడిగాను. దీంతో రజాక్, అఫ్రిది ఇద్దరూ షాక్ అయ్యారు. "హే ఇర్ఫాన్, ఎందుకు అలా అడిగావు?' అని రజాక్ అన్నాడు. 'ఏం లేదు లే. అఫ్రిది చాలా సేపటి నుంచి మొరుగుతూనే ఉన్నాడు. అతడు కుక్క మాంసం తిన్నాడేమో అని' నేను రిప్లై ఇచ్చాను. అంతే నా మాటలకు అఫ్రిది సైలెంట్ అయిపోయాడు. ఆ తర్వాత ఎప్పుడు కూడా అఫ్రిది నాతో మాటల యుద్ధానికి దిగలేదు అని ఇర్ఫాన్" అప్పుడు జరిగిన సంఘటనను ఇంటర్వ్యూలో ఇర్ఫాన్ వివరించాడు. నెలకింద ఇర్ఫాన్ మాట్లాడిన ఈ మాటలకు అఫ్రిదీ తాజాగా కౌంటర్ ఇచ్చాడు. అతడిపై ఫైర్ అయ్యాడు. ఎవరైనా వ్యక్తి వెనకాల ఏదైనా మాట్లాడడం ఈజీనే, కానీ ఫేస్ టు ఫేస్ మాట్లాడాలని అన్నాడు. అలాగే తనతో సూటిగా మాట్లాడాలని సవాల్ విసిరాడు. "ఏదైనా సూటిగా మాట్లాడేవాళ్లనే నేను ప్రత్యర్థులుగా భావిస్తాను. ఓ వ్యక్తి గురించి అతడి వెనకాల ఎవరైనా ఏదైనా మాట్లాడుతారు. కానీ, నా ముందు సూటిగా మాట్లాడే వాళ్లనే ఎదుర్కొనేందుకు ఇష్టపడతాను. అప్పుడే అది ఆసక్తిగా ఉంటుంది. అలాంటి వాటికి నేను కూడా గట్టిగానే సమాధానం ఇవ్వగలుగుతాను" అని పాక్?? టీవీ ఛానెల్? డిబేట్?లో అఫ్రిదీ వ్యాఖ్యానించాడు. అలాగే తమ మధ్య అలాంటి సంభాషణ ఏదీ జరగలేదని, రజాక్ కూడా ఇర్ఫాన్ చెప్పినదాన్ని ఖండించాడని అఫ్రిదీ చెప్పాడు.

## ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ లో వ్యక్తి మిస్సింగ్ కేసు నమోదు



కరీంనగర్/ఇల్లందకుంట/సెప్టెంబర్ 20/అక్షరం న్యూస్:
ఇల్లంతకుంట మండలం బూజునూరు గ్రామానికి చెందిన కనకం అంకుష్ (48) అనే వ్యక్తి హైదరాబాద్ పట్టణంలోని తమ బంధువుల ఇంట్లో సంవత్సరీకానికి తేదీ తేదీ 17 -9 - 2025(బుధవారం) రోజున ఇంటి నుండి వెళ్లి తిరిగి రాలేదని భార్య రజిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నట్లు ఎస్సై క్రాంతికుమార్ తెలిపారు.

## పోషణ ఆహారం పై పిల్లలకు వ్యాసరచన పోటీలు



కరీంనగర్/ఇల్లందకుంట/సెప్టెంబర్ 20/అక్షరం:
ఇల్లందకుంట మండలం మల్యాల గ్రామంలో పోషణ మాసం కార్యక్రమాన్ని పురస్కరించుకొని మల్యాల జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల యందు పిల్లలకు పోషణ మాసం పోషక ఆహారం పై పిల్లలకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐ సి డి ఎస్ సూపర్వైజర్ జ్యోతి, ప్రీతమ్, నితీష్, అంగన్వాడీ టీచర్లు కే సుజాత బి పరమేశ్వరి తల్లులు, పిల్లలు, పాల్గొని పాల్గొన్నారు. అనంతరం ముందస్తు బతుకమ్మ వేడుకలను నిర్వహించారు.

## ఆక్స్ఫర్డ్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు



కరీంనగర్/ చిగురుమామిడి /అక్షరం న్యూస్
చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలోని ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం రోజున ముందస్తు బతుకమ్మ పండగ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో బతుకమ్మను అలంకరించి,పిల్లలు నూతన వస్త్రాలు ధరించి, రంగురంగుల పూలు తెచ్చి బతుకమ్మను అలంకరించి, బతుకమ్మ పాటలతో నృత్యాలు చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అప్పల సమ్మయ్య మాట్లాడుతూ బతుకమ్మ పండుగ అనేది ప్రపంచంలోనే ప్రత్యేకంగా తెలంగాణలో మాత్రమే ఆడుకునే పూల పండుగ , పూలను గౌరవించడం పూజించడం తద్వార ప్రకృతిని పూజించే అలవాటును పిల్లలకు నేర్పించడం కోసం ఈ పండుగను పాఠశాలలో ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కూన సంపత్ మరియు ఉపాధ్యాయులు మంజుల, శైలజ, రమ్య, సంధ్య, సమత, సుస్మిత, జరీనా బేగం, సన అఫ్రీన్, జ్యోతి ప్రవకులు, ఎలిజబెత్ లక్రా, చాందిని మాలిక్, సావిత్రి మాలిక్, సంగీత కుజూర్ మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఓపెన్ జిమ్ నిర్మాణానికి భూమి పూజ



కరీంనగర్/ చిగురుమామిడి /అక్షరం న్యూస్
చిగురుమామిడి మండలం ఓగులాపూర్ గ్రామంలో 5లక్షల రూపాయలతో నిర్మించనున్న ఓపెన్ జిమ్ నిర్మాణానికి మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి శనివారం కొబ్బరికాయలు కొట్టి ముగ్గు పోసి,భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్నదే లక్ష్యంగా రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ 5లక్షల రూపాయలతో ఓపెన్ జిమ్ ను మంజూరు చేశారని అన్నారు. బహిరంగ ప్రదేశాల్లో పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో ఓపెన్ జిమ్ లను గ్రామాలలో నిర్మిస్తున్నట్లు తెలిపారు.తమ గ్రామానికి ఓపెన్ జిమ్ ను మంజూరు చేసిన మంత్రికి గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుతుబుద్దీన్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిన వేణు,కాంగ్రెస్ నాయకులు బద్దం నారాయణరెడ్డి,గడ్డం శ్రీనివాస్ రెడ్డి,ఏంద్రా అనిల్,ఏలేటి వెంకట్ రెడ్డి,ఎనగందుల లక్ష్మణ్,అందే సురేష్,ఫీల్డ్ అసిస్టెంట్ కవ్వంపల్లి రవి,తదితరులు పాల్గొన్నారు.

# రాగంపేట ప్రాథమిక పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులకు ఘన సన్మానం

చొప్పదండి/ కరీంనగర్, సెప్టెంబర్ 20 (అక్షరం న్యూస్ )
కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిచే జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన రాగంపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవిందర్ , బిజిలి కనకయ్య లకు, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, సాయన్న లను విద్యార్థుల తల్లిదండ్రులు శాలువా తో సన్మానించి అభినందనలు తెలిపారు..ఈ సందర్భంగా గసికంటి కుమార్ మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో అందించిన జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం రాగంపేట ఉపాధ్యాయులకు రావడం చాలా సంతోషమని అన్నారు. అదేవిధంగా విద్యార్థులు గురువుల పట్ల మర్యాద పూర్వకంగా నడుచుకోవాలి, వారు చెప్పిన పాఠాలను శ్రద్ధగా విని సాధన చేసి నేర్చుకుంటే మనము కలెక్టర్లుగా కానీ, డాక్టర్లుగా కానీ, ఇంజనీర్లుగా కానీ గొప్ప ఉన్నత స్థాయిలో ఉంటారు అని అన్నారు. కనుకయ్య చెప్పే నూతన ఒరవడి విద్యా విధానం ఆటపాటలతో ఆడుతూ పాడుతూ విద్యార్థులకు బోధించే విధానం విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా పాఠాలు చెప్పడం మాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చింది అని అన్నారు .ప్రధానోపాధ్యాయులు రవీందర్,సాయన్న లు గత 16 సంవత్సరాల నుండి రాగంపేట స్కూల్లో పనిచేయడం రాగంపేట విద్యార్థుల యొక్క అదృష్టం అని అన్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న సందర్భంగా మా ఊరి తరఫున మా తరఫున ప్రత్యేక అభినందనలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉద్యమ కవి గాయకులు మావురాల ఎల్లమ్మ ఫేంమ్ గసికంటి కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా యూత్ అధ్యక్షులు దీకొండ కుమారస్వామి,అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దీకొండ రమణ సాయి,అరేపెల్లి అంజయ్య,దీకొండ సంపత్,శిరావెల్లి శేఖర్, బొనగిరి కుమార్,గసికంటి గణేష్ బొల్లి మహేష్,దారా అంజిబాబు,దీకొండ సాగర్, కూటికల మహేష్,దీకొండ సుధాకర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## రాజన్న సిరిసిల్ల జిల్లాలో సంచలనంగా మారిన మాజీ కౌన్సిలర్ “దారుణ హత్య”

- **వేములవాడ పోలీస్ స్టేషన్లో లొంగిపోయిన హంతకుడు**



రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ సెప్టెంబర్ 20 (అక్షరం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా లో మాజీ కౌన్సిలర్ సిరిగిరి రమేష్ దారుణంగా హత్య కు గురికావడం సంచలనంగా మారింది. సిరిసిల్ల వేములవాడ మధ్యలో గల వేములవాడ మండలం అగ్రహారం నంది కమాన్ సమీపంలోని వెంచర్లో సిరిసిల్ల మాజీ కౌన్సిలర్ సిరిగిరి రమేష్ ను దారుణంగా హత్య చేసిన హంతకుడు వేములవాడ పోలీస్ స్టేషన్లో లొంగిపోయాడు. దీనికి కారణం భూతగాదాలేనని తెలిసింది. వేములవాడ పట్టణం గాంధీ నగర్ కు చెందిన దేవరాజు అనే వ్యక్తితో సిరిగిరి రమేష్ కు భూతగాదాలు ఉన్నట్టు తెలిసింది. ఇటీవల సిరిగిరి రమేష్ భూ తగాదాలపై జైలుకు వెళ్లినట్టు తెలిసింది. వీరి మధ్య అనేకసార్లు పంచాయితీ జరిగి కేసులు నమోదయినట్లు సమాచారం. వేములవాడ పోలీసులు ఈ హత్య కేసులో ఇంకా ఎవరెవరు పాల్గొన్నారనే కోణములో విచారణ చేపడుతున్నారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సిఉన్నది.

## ఫోటో ఎక్స్పో లో పాల్గొనేందుకు వెళ్లిన ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు..



కరీంనగర్/హుజురాబాద్/సెప్టెంబర్ 20/అక్షరం న్యూస్:
హైదరాబాద్ నగరంలో జరిగే ఫోటో ఎక్స్పో కార్యక్రమానికి హుజురాబాద్ మండల,జమ్మికుంట మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు శనివారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో బయలుదేరారు.ఈ మేరకు హుజూరాబాద్ లో కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షులు మేకల తిరుపతి,కొలుగూరి కిరణ్ సీనియర్ నాయకులు సొల్లు బాబు,జమ్మికుంటలో పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ల జీవితాలకు సంబంధించిన ప్రతి జ్ఞాపకాన్ని కెమెరాల్లో బంధించి గుర్తుండిపోయే అనుభవాలను ప్రతి ఒక్కరికి పంచుతారని,ప్రతి ఒక్కరి జీవితంలో జరిగే శుభకార్యంలో వీరి పాత్ర కీలకమని అన్నారు.అలాగే ప్రతి సంవత్సరం ఫోటో ఎక్స్పోలో నూతన కెమెరాలను లాంచ్ చేసి కొత్త కొత్త మెలకువలకు సంబంధించిన విషయాలను ఫోటోగ్రాఫర్లకు వివరిస్తారని,హుజురాబాద్ నుంచి ఈ కార్యక్రమానికి వెళ్లే ప్రతి ఒక్క సభ్యుడు కొత్త కొత్త మేలుకవలు నేర్చుకొని ఈ రంగంలో మరింత రాణించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. సుంకరి రమేష్. జమ్మికుంట మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు. చిన్నింటి నాగేంద్ర. కార్యదర్శి బిట్ల తిరుపతి. జిల్లా కార్యదర్శి మయూరి శ్రీధర్,
జిల్లా కార్యవర్గ సభ్యుడు కొక్కుల దేవేందర్, శివన్న, సభ్యులు కొక్కుల శ్రీరాములు,గుండా సునీల్, వరంగల్ శీను, జోడు కుమారస్వామి, పొనగంటి విజయ్, సర్కార్,రవి. పవన్,కుమార్, విజయ్, రాకేష్,రాజు, అనిల్,రాజేందర్, రాము, ప్రేమ్,రమేష్,సంపత్, అవినాష్, సభ్యులు పాల్గొన్నారు.




## పీఏసీఎస్ ఆధ్వర్యంలో డ్రోన్ ద్వారా పిచికారి నమూనా



చొప్పదండి/ కరీంనగర్,సెప్టెంబర్ 20 (అక్షరం న్యూస్ )
శనివారం రోజు చొప్పదండి లో ప్యాక్స్ చొప్పదండి వారి సహకారం తో డ్రోన్ ద్వారా నానో యూరియా స్ప్రే ను రైతు గుర్రం దేవేందర్ రెడ్డి వరి పొలం లో ప 500మిల్లి లీటర్ ఎకరానికి డ్రోన్ ద్వారా పిచికారి చేపించారు. ఇఫ్కో జిల్లా మేనేజర్ బాలాజీ నానో యూరియా వల్ల లాభాలు రైతుల కు వివరించారు.నానో యూరియా వల్ల చీడ పీడలు ఉధృతి తక్కువగా ఉండడం , దిగుబడి పెరగడం, అన్ని పురుగు మందులు తో కలిపి పిచికారీ చేస్కోవచ్చు తద్వారా ఖర్చు ఆదా అవ్వడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గంగాధర ఏడీఏ ప్రియదర్శిని , వ్యవసాయ అధికారి వీ.వంశీ కృష్ణ, సీఈవో కళ్లెం తిరుపతి రెడ్డి , విస్తరణ అధికారి రమ్య జ్యోస్నా, రైతులు పాల్గొన్నారు

## ఎస్సారెస్పీ కాలువలో మృతదేహం లభ్యం



చొప్పదండి/ కరీంనగర్,సెప్టెంబర్ 20 (అక్షరం న్యూస్)
చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామ శివారులో చిట్యాలపల్లికి వెళ్లే ఎస్సారెస్పీ కాలువ వంతెన వద్ద రేవెల్లి నుండి ఎస్సారెస్పీ కాలువలో కొట్టుకువస్తున్న జగిత్యాల పట్టణములోని తులసి నగర్ కి చెందిన ఆవారి అమరేందర్ (55) మృతదేహాన్ని స్థానికులు గుర్తుతెలియని మృతదేహంగా పోలీసులకు సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి చేరుకున్న చొప్పదండి పోలీసులు మృతుని జేబులు తనిఖీ చెయ్యగా అందులో పర్స్, ఫోన్ ద్వార అతని ఆచూకి తెలుసుకొనగా జగిత్యాల వాసిగా గుర్తుంచి వారి కుటుంబసభ్యులకి సమాచారం ఇవ్వగా , మృతుడు నిన్న మధ్యాహ్నం ఇంట్లో నుండి వెళ్లిపోగా శనివారం రోజు ఉదయం జగిత్యాల పట్టణ పీఎస్ లో పిర్యాదు చేశామని చెప్పగా.మృతదేహాన్ని బయటకి తీసి పోస్టుమార్టం కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి పంపించి వారి కుటుంబ సబ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చొప్పదండి పోలీసులు తేలిపారు.మృతుడు జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో ఫార్మసిస్ట్ అని తేలిపారు.

## గోదావరిఖని లక్ష్మీనగర్‌లో ఫెంటాస్టిక్ ఫ్రెండ్స్ కిట్టి పార్టీ ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

- ముఖ్య అతిథిగా బీజేపీ రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి హాజరులి.



జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

మరో రెండు రోజుల్లో బతుకమ్మ సంబరాలు ప్రారంభం కానున్న సందర్భంగా ముందస్తుగా గోదావరిఖని లక్ష్మీనగర్‌లో లిఫెంటాస్టిక్ ఫ్రెండ్స్ కిట్టి పార్టీలి ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా బిజేపి రామగుండం ఇంచార్జ్ శ్రీమతి లికందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరై ఉత్సాహంగా బతుకమ్మ పాటలతో సంబరాలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....పూల పండుగ ప్రకృతిని ఆరాధించే పండుగ బతుకమ్మ పండుగ అన్నారు.గ్రామ, పట్టణ, ధనిక, బీద అనే తేడా లేకుండా చేసుకునే ఏకైక పండుగ బతుకమ్మ,మన సంస్కృతి సాంప్రదాయాలకి అద్దం పట్టే పండుగ మన బతుకమ్మ పండగ అన్నారు..చోళులకాలం నుంచి ఈ బతుకమ్మ పండగ జరుపుకుంటున్నట్లుగా అభివర్ణించారు...ఈ కార్యక్రమంలో శైలజా, మమత , అక్షర, రజిత, స్వాతి ,మంజుల ,రజినీ, జయశ్రీ, రోజా, జీ స్వప్న , ఎ స్వప్న పాల్గొన్నారు.

## ఎన్ హెచ్ ఆర్ సి. కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధిగా ఇటిక్యాల స్వరూప

- నియామక పత్రం అందించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య
- కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఇమ్మడి ప్రణయ్



కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 20/అక్షరం న్యూస్:

జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధిగా జమ్మికుంటకు చెందిన ఇటిక్యాల స్వరూపను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య నియామక పత్రం అందించారని కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఇమ్మడి ప్రణయ్ తెలిపారు. పేద ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఏర్పడిన జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు పనిచేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధిగా నియామకమైన ఇటిక్యాల స్వరూప మాట్లాడుతూ తమపై ఎంతో నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు, న్యాయవాది సుంకనపల్లి రాము, రాష్ట్ర కమిటీ సభ్యులు పృథ్వీరాజ్, హరీష్, రాజశేఖర్, అరవిందరెడ్డి, తిరుపతి, రాజేశం, జిల్లా అధ్యక్షులు ప్రణయ్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్ గౌడ్, జిల్లా మీడియా కన్వీనర్ రాచర్ల వేణు తదితరులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. తనకిచ్చిన ఈ పదవిని నీతి నిజాయితీతో నిర్వహిస్తానని జిల్లాలో సంస్థ బలోపేతం కోసం చేస్తానని ఆమె తెలిపారు. ఈ సంధర్భంగా హుజురాబాద్ మండల అధ్యక్షురాలు తాళ్లపెల్లి దేవేంద్ర, ప్రధాన కార్యదర్శి సబ్బని మాధవి, సువర్ణ, కొడిమ్యాల పవన్ కుమార్, ఆకునూరి గణేష్, హుజరాబాద్ పట్టణ అధ్యక్షురాలు మల్లెల సరిత, జమ్మికుంట మండల నాయకులు ఆరే వసంత, హేమలత, మౌనిక, సైదాపూర్ మండల నాయకులు భూలక్ష్మి, తలారి రాము, కవిత తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## రొంపిగుంట గ్రామంలో ఎన్ టి పి సి ఆధ్వర్యంలో మెగా ఆరోగ్య శిబిరం



జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 20: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

నేషనల్ హెల్త్ మిషన్ కార్యక్రమం "స్వస్థ నారీ %-% శక్తివంతమైన కుటుంబం" లో భాగంగా, ఎన్టిపిసి ధన్వంతరి ఆసుపత్రి సిఎంఓ డాక్టర్ ఐ.ఆర్. లాహిరి నాయకత్వంలో రోంపికుంట గ్రామంలో మెగా ఆరోగ్య శిబిరం జరిగింది. ఈ శిబిరానికి ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత హాజరయ్యారు.ఈ శిబిరంలో మహిళా నిపుణ వైద్యులు సేవలందించారు. గైనకాలజిస్ట్ డాక్టర్ అర్చనా జంవాల్, వైద్య నిపుణురాలు డాక్టర్ సోమ్య, నేత్ర వైద్య నిపుణురాలు డాక్టర్ పూజా, శస్త్రచికిత్స నిపుణురాలు డాక్టర్ జ్వాల పాల్గొన్నారు. ఆసుపత్రి అధికారి శ్రీమతి సవీనా, మొబైల్ వైద్య బృందం కూడా తోడ్పాటు అందించారు.శిబిరంలో మహిళలకు రక్తహీనత, మధుమేహం, రక్తపోటు, గుండె జబ్బులు, చూపు లోపాలు వంటి వ్యాధుల పరీక్షలు చేశారు. రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయి, చక్కెర స్థాయి, రక్తపోటు కొలతలు చేశారు. గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా కంటి చూపు పరీక్షలు చేశారు.ఆరోగ్యకరమైన ఆహారం, రక్తహీనత నివారణ, మహిళల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రాముఖ్యతపై నిపుణులు అవగాహన కల్పించారు.ఈ ఆరోగ్య శిబిరం ద్వారా మొత్తం 135 మంది లబ్ధి పొందారు. ఉచిత వైద్య సలహాలు, మందులు, అవసరమైన వారికి కంటి అద్దాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో హెచ్ఓహెచ్ఆర్ బిజోయ్ కుమార్ శిక్దార్, సిఎంఓ డాక్టర్ లాహిరి, హెచ్ఆర్-సిఎస్ఆర్ సీనియర్ అధికారి వేముగంటి యుగేందర్ రావు, గ్రామ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్త రాజు కుటుంబానికి చేయూత 12600, ఆర్థిక సాయం



ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 20(అక్షరం న్యూస్)

ఓదెల మండలం రూపునారాయణపేట గ్రామానికి చెందిన రాపర్తి రాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడంతో. బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి నియోజకవర్గంలోని ఏ కార్యకర్త కుటుంబానికి ఆపద వచ్చిన మేమున్నామంటూ సహాయం అందిస్తున్నటువంటి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త రాజు భార్య శిరీషకు 12600 శనివారం అందజేసి భరోసా కల్పించిన . బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, తోపాటు గ్రామ అధ్యక్షులు బినవేణి పర్శరాములు గౌడ్, ఓదెల గ్రామ అధ్యక్షులు పోలోజు రమేష్,మాజీ సింగిల్ విండో డైరెక్టర్ గాజుల గణపతి గౌడ్,నాయకులు చర్లపల్లి సురేష్ గౌడ్, గడ్డం శ్యామ్, సూత్రాల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ లో ఫ్రీజర్ పనిచేయక కుళ్ళిపోయిన మృతదేహం



కరీంనగర్/హుజురాబాద్/సెప్టెంబర్ 20/అక్షరం న్యూస్:

హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీలో ఫ్రీజర్ పనిచేయకపోవడంతో మృతదేహం కుళ్లిపోయింది. శుక్రవారం రోజున కొత్తగట్టులో గుండెపోటుతో రోడ్డుపై కుప్పకూలిన ఒక లారీ డ్రైవర్ను పోలీసులు హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు యు పి కు చెందిన కుల్దీప్ సింగ్గా గుర్తించారు. శనివారం ఉదయం మృతుడి బంధువులు ఆసుపత్రికి వచ్చి మృతదేహాన్ని చూసి విస్తుపోయారు . ఫ్రీజర్ పనిచేయకపోవడం వల్ల కుల్దీప్ సింగ్ మృతదేహం కుళ్ళిపోయింది. దీంతో ఆగ్రహానికి గురైన బంధువులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రోగులకు వైద్యం మాట దేవుడెరుగు కనీసం మృతదేహానికి కూడా భద్రపరిచే స్థితిలో హుజరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో గ్రామపంచాయ తీ కార్యాలయ ముట్టడి



కామారెడ్డిజిల్లా/ఎల్లారెడ్డి/ సెప్టెంబర్20/ అక్షరంన్యూస్:

ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అ ధ్యక్షుడుపద్మశ్రీ మందకృష్ణ మాదిగఇచ్చిన పిలుపుమేరకుశనివారం ఎమ్మార్పీఎస్ రా ష్ట్ర కార్యదర్శి కంతిపద్మారావు ఆధ్వర్యం లో భిక్కనూర్ గ్రామపంచాయతీ కార్యాల య ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు పింఛన్ల పెంపు హామీని తక్షణమే అ మలు చేయాలని డిమాండ్ చేశారు అర్హు లందరికీ నూతన పెన్షన్లు మంజూరుచేయా లని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కా ర్యక్రమాలతోపాటురాస్తారోకో ధర్నాలురహ దారుల దిగ్బంధంలాంటి కార్యక్రమాలనుచే పడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో శివానందం సౌందర్య సావిత్రి పర్వయ్య భూమయ్య సాయిలు లక్ష్మయ్య తదితరు లు పాల్గొన్నారు

## పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలు



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్20/అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని డిగ్రీ కళాశాల ప్రభుత్వ జూనియర్ కళాశా ల ఆదర్శ పాఠశాలలతో పాటు పరిసర గ్రా మాల ప్రభుత్వ ఉన్నత ప్రాథమికోన్నత ప్రా థమిక పాఠశాలలో శనివారం ముందస్తు బ తుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించా రు ఈ సందర్భంగావిద్యార్థులు పూలతో బ తుకమ్మలను అందంగా తయారు చేశారు పాఠశాలల ఆవరణలో బతుకమ్మలను పే ర్చి కోలాటంతో ఆడిపాడారుఈ కార్యక్రమం లోఆయాపాఠశాలలవిద్యార్థినిలుఉపాధ్యాయినిలు తదితరులు పాల్గొన్నారు.

## వెదురుగట్ట లో ముందస్తు బతుకమ్మ వేడుకలు



చొప్పదండి /కరీంనగర్,సెప్టెంబర్ 20 (అక్షరం న్యూస్)

బతుకమ్మ అనగానే తెలంగాణ ప్రజలకు ప్రత్యేక మైన పెద్ద పండుగ. ప్రతి యెడు ఈ వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా తొమ్మిది రోజుల పాటు మహిళలు పెద్ద ఎత్తున జరుపుకుంటారు. ఇందులో భాగంగా మండల పరిధిలోని వెదురుగట్ట ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. రేపటి నుండి ప్రభుత్వ విద్య సంస్థ లకు ప్రభుత్వం అధికారికంగా బతుకమ్మ పండుగ సెలవులు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ మేరకు పాఠశాల విద్యార్థులు గునుగు, తంగేడు, బంతి చామంతి గుమ్మడి ఇలా తీరొక్క పూలతో బతుకమ్మ ను అందంగా పేర్చి అందులో గౌరమ్మ ను పెట్టి పాఠశాల ప్రాంగణం లో కులమాత బేధాలు లేకుండా అందరు కలసి బతుకమ్మ వేడుకను ఆటపాటలతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి, ఉపాధ్యాయులు లక్ష్మణ చారి, ఎల్లయ్య, కల్పనదేవి, మధుసూదన్, వెంకటస్వామి, శ్రీనివాస్,ప్రైమరి స్కూల్ ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డి, అనిత, మహేష్, భాగ్యలక్ష్మి లతో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులను అభినందించిన ఎస్సై ధీకొండ రమేష్




ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 20(అక్షరం న్యూస్)

ఈ నెల 25 నుండి 28 వరకు నిజామాబాద్ లో జరుగబోయే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు సబ్ జూనియర్ బాలికల విభాగంలో ఎంపికైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పొత్కపల్లి విద్యార్థినిలు ఆళ్ళ శరణ్యరెడ్డి, ఉడుత శ్రీవల్లిలను పొత్కపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ధీకొండ రమేష్ అభినందించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూక్రీడలు శారీరక మానసికోల్లాసానికి ఎంతో దోహద పడుతాయని చదువులతోపాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని చదువు ఎంత కష్టపడితే అంత గొప్ప వ్యక్తులను చేస్తుందని క్రీడలు ఎంత కష్టపడితే అంత పేరు ప్రఖ్యాతలను పెంపొందిస్తుందని దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి విద్యార్థి కష్టపడి చదివి కష్టపడి క్రీడల్లో రాణించి పైకి రావాలని కోరారు విద్యార్థులకు ఆటలపట్ల ఆసక్తి కలిగేలా కృషి చేస్తునపిడి హరికృష్ణను ఆయన అభినందించారు.ప్రధానోపాధ్యాయులు బి సాంబయ్య, మాట్లాడుతూ కేవలం చదువు మాత్రమే కాకుండా అన్ని రంగాల్లో పొత్కపల్లి విద్యార్థులు ముందుండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వై శ్రీనివాస్,భద్రయ్య, ఎన్ శ్రీనివాస్, రఘుపతి, రామకృష్ణ, అమృత కిషోర్, షబానా బేగం,రవి,రవిందర్, పద్మావతి,ఇట్టం శ్రీనివాస్, హరిక్రిష్ణ,సంజీవ్ తదితరులు పాల్గొన్నారు

## గీర్వాణి విద్యాలయంలో ముందస్తు బతుకమ్మ సంబరాలు



చొప్పదండి /కరీంనగర్,సెప్టెంబర్ 20 (అక్షరం న్యూస్)

చొప్పదండి పట్టణంలోని గీర్వాణి పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి బతుకమ్మను రంగురంగుల తిరోక పూలతో పేర్చి తెలంగాణ సంప్రదాయం ఉట్టిపడేలా ఆటపాట పాడినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సొప్పరి ప్రతాప్ మాట్లాడుతూ తెలంగాణ సంప్రదాయాలను, ఆచారాలను, పద్ధతులను, సంస్కృతులను చాటి చెప్పే ప్రాచీన పండుగని చిన్నా, పెద్దా అనే బేదాభావాలు లేకుండా అందరూ కలిసి ఆనందంగా జరుపుకునే పండగ అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్స్ కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్, యోగా మాస్టర్ యోగ మాస్టర్ సతినేని శ్రీనివాస్ , వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుని ,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## సింగరేణి సమస్యల పై ముఖ్యమంత్రి ని కలిసిన గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులు



జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సింగరేణి లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించాలని కోరుతూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి (గుర్తింపు సంఘం) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే, యూనియన్ గౌరవ అధ్యక్షులు కూనంనేని సాంబశివ రావు తో కలిసి శనివారం హైదరాబాద్ లో తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కి సింగరేణి లోని కార్మికుల సమస్యల పైన వినతి పత్రం ఇవ్వడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శులు వై.వి.రావు, మడ్డి ఎల్లా గౌడ్ లు పేర్కొన్నారు. శనివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ గత వారం రోజులుగా సింగరేణి వ్యాప్తంగా ఏఐటియుసి నాయకత్వం గనుల మీద చేసిన విస్తృత ప్రచారం 19 వ తేదిన సంస్థ లోని అన్ని జనరల్ మేనేజర్ కార్యాలయాల వద్ద జరిగిన ఆందోళనలు ఇంటెలిజెన్స్ డిపార్ట్మెంట్ ద్వారా ప్రభుత్వం దృష్టికి వెళ్లడంతో, సంస్థ వ్యాప్తంగా కార్మికుల్లో నెలకొన్న అసంతృప్తి దావానలంలా బయటపడడం వల్ల సమ్మె జరిగే అవకాశం ఉందని దీనివల్ల సంస్థ కు నష్టం తో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి తీవ్ర మైన అప్రతిష్ట కలిగే అవకాశం ఉందని, ఇంటెలిజెన్స్ వర్గాలు ప్రభుత్వ పెద్దలకు సమాచారం ఇవ్వడం తో వెంటనే గౌరవ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు గారికి మీ యూనియన్ నాయకులతో కలిసి రండి, సింగరేణి పై చర్చిద్దామని చెప్పగానే గుర్తింపు సంఘం ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు శుక్రవారం రాత్రి హైదరాబాద్ కు వెళ్లి ముఖ్యమంత్రి ని కలవడం జరిగిందని వారు పేర్కొన్నారు. సింగరేణి లో 2024-2025 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాలను ప్రకటించివాస్తవ లాభాల్లో 35 శాతం వాటా ఇవ్వాలని, అదేవిధంగా స్వంత ఇంటి పథకం అమలు చేయాలని,మెడికల్ బోర్డు ఏర్పాటుచేసి అనారోగ్యం తో బాధపడుతున్న అందరిని అన్ ఫిట్ చేసి వారి వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని, కార్మికుల మారుపేర్ల సమస్య విషయంలో అడ్వకేట్ జనరల్ తో న్యాయ సలహా త్వరగా వచ్చేట్లు ఆదేశాలివ్వాలని,ఇన్కమ్ టాక్స్ విషయంలో అలవెన్సుల పై రికవరీ చేసిన వాటిని కార్మికులకు రిఫండ్ చేయాలనీ, నూతన బొగ్గుగనులువచ్చేవిదంగా రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యానికి ఆదేశాలిచ్చి,కోయగూడెం-3,సత్తు పల్లి -3,తాడిచర్ల -2 బ్లాకులను సింగరేణికే వచ్చేవిదంగా తగు నిర్ణయం తీసుకోవాలని తదితర సమస్యలను పరిష్కరించాలని మెమోరాండం ఇవ్వడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఇట్టి సమస్యలపై ముఖ్యమంత్రి స్పందిస్తూ యాజమాన్యానికి మీ ఉత్తరాలను పంపించి దసరా తరువాత సంబంధిత మంత్రులు , యాజమాన్యం మరియు యూనియన్ నాయకులను కూర్చుండపెట్టి తగు నిర్ణయం తీసుకుంటాను అని చెప్పడం జరిగిందని వారు పేర్కొన్నారు. అదేవిధంగా లాభాల్లో వాటా విషయంలో శనివారం సాయంత్రం యాజమాన్యం మీరు చర్చించుకొని సంబంధిత మంత్రి గారిని కలిసి తగు నిర్ణయం తీసుకోమని ఆదేశాలు ఇస్తానని ముఖ్యమంత్రి తెలియచేయడం జరిగిందని వారన్నారు. స్పందించిన ముఖ్యమంత్రి కి ఏఐటియుసి యూనియన్ తరుపున కృతజ్ఞతలు తెలుపుచున్నామని వారు పేర్కొన్నారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి కేంద్ర ఉపాధ్యక్షులు ఎల్ ప్రకాష్, జూపాక రాంచందర్,జీగురు రవిందర్, మందల రాంచంద్రారెడ్డి, మాదన మహేష్, రంగు శ్రీను, గండి ప్రసాద్, సిర్ర మల్లికార్జున్, మానాల శ్రీనివాస్, పొన్నాల వెంకటయ్య, కారంపూరి వెంకన్న, చెప్యాల భాస్కర్, నాయిని శంకర్, బలుసు రవి, దాసరి శ్రీనివాస్, గొడిశల నరేశ్, కే.శ్రీనివాస రావు,డి.టి.రావు, క్రాంతి, గంగాధర్, అజీం పాషా, పెద్దెల్లి శంకర్, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్స్ పెంపుదల అమలు కొరకై కార్యదర్శి వినతి పత్రం



ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 20

(అక్షరం న్యూస్) ఆసరా చేయూత పెన్షన్ పెంపుదలఅమలు చేయాలని శనివారం గ్రామపంచాయతీల ముట్టడి అనంతరం పంచాయతీ కార్యదర్శులకు వినతి పత్రం ఇవ్వాలని పిలుపుమేరకు ఓదెల మండలంలోని పోత్కపల్లి గ్రామంలో మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ కార్యదర్శి కుమారస్వామికి. గ్రామ శాఖ అధ్యక్షులు అంబాల పోషాలు ఆధ్వర్యంలో శనివారం వినతిపత్రం ఇచ్చారు అనంతరం పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆసరా చేయుట పెన్షన్లు పెంచి అమలు చేయాలని నిరసన వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని 2000 ఉన్న ఆసరా పెన్షన్ 4000 రూపాయలు వికలాంగుల పెన్షన్ 4000 ఉన్న పెన్షన్ 6000 రూపాయలు,అలాగే డయాలసిస్, కండరాల క్షీణత వ్యాధిగ్రస్తులకు, 15వేల రూపా పెంచి ఇవ్వాలని, అలాగే కొత్తగా దరఖాస్తు చేసుకున్నా అర్హులు అయినవారికి, పెన్షన్ మంజూరు చేసి, మాట నిలబెట్టుకోవాలని, పెన్షన్ దారుల పక్షాన, ఎం.ఆర్.పి.ఎస్, వి హెచ్ పి ఎస్, సి పి హెచ్ పి ఎస్, ఎం ఎస్ పి, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పోత్కపల్లి కార్యదర్శి కుమార స్వామికి వినతి పత్రం అందించడం జరిగిందని ఈ పెన్షన్ అమలు చేయకపోతే అనేక ఉద్యమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.ఇ.ఎస్, గ్రామ శాఖ అధ్యక్షుడు మరియు, ఇంచార్జ్ అంబాల పోశాలు, కో యించార్జ్ రాజేందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నేరస్తులకు శిక్ష పడితేనే నేరాల సంఖ్య తగ్గుతుంది

- **కన్విక్షన్ శాతం పెంచాలి : పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూలి**



జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

నేరస్థులకు శిక్ష పడితేనే నేరాల సంఖ్య తగ్గుతుందని, బాధితులకు న్యాయం జరిగే విధంగా కోర్టు కానిస్టేబుళు కృషి చేయాలని రామగుండం పోలిస్ కమీషనర్ అంబర్ కిశోరే ఝూ అన్నారు.రామగుండము కమిషనరేట్ కార్యాలయంలో శనివారం పెద్దపల్లి, మంచిర్యాల జోన్ లలో పనిచేస్తున్న కోర్టు డ్యూటీ అధికారులు, లైజనింగ్ అధికారులతో సీపీ గారు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా సిపి అంబర్ కుమార్ జా మాట్లాడుతూ..... నేరస్థులకు శిక్షపడే విధంగా సాక్షులను ప్రవేశపెట్టి ట్రయల్ సజావుగా జరిగేలా చూడాలని సీపీ సూచించారు. కోర్టులో బాధితులకు న్యాయం జరిగే విధంగా మానవత్వం తో మెదలాలి, దోషులకు శిక్ష పడడంతో కోర్టు కానిస్టేబుళ్ల బాధ్యత చాలా కీలకమైదని, నేరస్థులకు వారెంట్స్, సమన్లు సత్వరమే ఎగ్జిక్యూట్ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కోర్టు ప్రాసిక్యూషన్‌కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు తెలియజేయాలని, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సలహాలు, సూచనలు పాటించాలని, కోర్టులో పెండింగ్‌లో ఉన్న ట్రయల్ కేసులు, వారెంట్లు, సమన్లు సీసీటీఎన్ఎస్‌లో డాటా ఎంట్రీ చేయాలని సూచించారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటే బాధితులపై మనపై నమ్మకం పెరుగుతుందన్నారు. ఏదైనా నేరం చేసిన వారికీ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులకు తప్పకుండా శిక్షపడేలా కృషి చేయాలి .26.04.2022 నాడు భీమారానికి చెందిన ఒక మూగ మరియు చెవిటి అయినటువంటి మైనర్ అమ్మాయిని మానభంగం చేసిన పోక్సో కేసు విషయం లో, శ్రీరాంపూర్ కి చెందిన, అనువాదకుడు . కే. యోసేపు కోర్ట్ లో సదరు బాధితురాలు తెలియపరచిన సైగలను అనువాదం చేసి కోర్ట్ లో సాక్ష్యం చెప్పినారు. ఇట్టి కేసులో గౌరవ న్యాయమూర్తి నిందితునికి 20 సంవత్సరాల జైలు శిక్ష మరియు 12500 జరిమానా అలాగే బాధితురాలికి 7 లక్షల రూపాయల పరిహారాన్ని ఇవ్వవలసిందిగా తీర్పునిచ్చారు. ఈ సందర్భంగా కేసు లో నిందితునికి శిక్ష పడడంలో కీలకమైన బాధితురాలి సాక్ష్యాన్ని అనువదించిన . కే. యోసేపుని సీపీ సన్మానించినారులిసమీక్ష సమావేశంలో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, లీగల్ సెల్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, సిసి ఆర్ బి ఎస్ఐ చంద్ర కుమార్, సిసి హరీష్ తో పాటు పెద్దపల్లి, మంచిర్యాలజోన్‌ల కోర్టు డ్యూటీ ఆఫీసర్లు పాల్గొన్నారు.



# ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలి..

- **బతుకమ్మ విజయదశమి పండగల సందర్భంగా రామగుండం ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలి.. అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ**




జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

బతుకమ్మ , విజయ దశమి పండుగల సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అడిషనల్ కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె . అరుణ శ్రీ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శనివారం నగర పాలక సంస్థ అధికారులు , సిబ్బందితో కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ బతుకమ్మ ఆడే ప్రాంతాలను ముందుగా గుర్తించి పరిశుభ్రం చేయించాలని అన్నారు. బతుకమ్మ ఆడిన మరుసటి రోజు ఉదయమే ఆకులు, పూలను కంపోస్ట్ యార్డ్ కు తరలించాలని అన్నారు. వార్డు అధికారులు అందించిన వివరాల ఆధారంగా ఆయా ప్రాంతాల్లో రోడ్లపై గతుకులు , గుంతలు పూడ్చడం , తవ్వకాలు జరిగిన చోట పునరుద్దరణ చేపట్టడం . లైటింగ్స్ ఏర్పాటు చేయడం వంటి చర్యలు తీసుకోవాలని అన్నారు. గోదావరి వంతెన వద్ద కూడా విగ్రహాల నిమజ్జనం సాఫీగా జరగడానికి తగిన లైటింగ్ , ప్లాట్ ఫార్మ్ ల ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఆయా విభాగాల అధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ స్టేడియం లో దసరా ఉత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షించాలని అన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ , సూపరింటెండింగ్ ఇంజనీర్ గురువీర , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు , సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు, నగర పాలక సంస్థ అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

2. పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమ పట్ల రామగుండం నగర పాలక సంస్థ అన్ని చర్యలు తీసుకుంటున్నదని డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ పారిశుద్ధ్య సిబ్బందికి అల్లూరు పట్టణ ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు నిర్వహించారు . ఈ సంధర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్నప్పుడు వ్యక్తిగత రక్షణ కొరకు నగర పాలక సంస్థ ఇచ్చిన జాకెట్ , చేతి తొడుగులు, పాద రక్షలు ధరించాలని అన్నారు. కాగా అంతకుముందు స%శీ%తోష్ నగర్ లో తడి చెత్త పొడి చెత్త వేరు చేయడంపై ప్రజలకు అవగాహన కల్పించారు. నగర పాలక సంస్థ పారిశుద్ధ్య వాహనాలకు ఇవ్వకుండా బహిరంగ ప్రదేశాలలో చెత్త వేస్తే జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సానిటరీ ఇన్స్పెక్టర్ నాగ భూషణం , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , అల్లూరు ఆరోగ్య కేంద్రం వైద్యులు దీవెన , శ్రావణ్ , వార్డు అధికారి సా హిత్య , స్వచ్ఛ భారత్ మిషన్ కన్సల్టన్సీ ప్రతినిధులు శివ కృష్ణ , కరుణాకర్ , మహేంద్ర , సానిటరీ జవాన్ సారయ్య , ఆర్ పి లు నాగమణి , రమ తదితరులు పాల్గొన్నారు.



3. వరల్డ్ క్లీన్ అప్ డే -2025 సంధర్భంగా పర్యావరణ%శీ% పై చైతన్యం కలిగించడానికి పెద్దపల్లి జిల్లా నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఆద్వర్యంలో రూపొందించిన పోస్టర్ ను అడిషనల్ కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె . అరుణ శ్రీ శనివారం తన ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ గ్రీన్ కార్ప్స్ బ్రాండ్ అంబాసిడర్ అంజన్ కుమార్ , నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ , సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు , అక్కౌంట్స్ ఆఫీసర్ రాజు , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## 23న ఎన్టీపీసీ కాకతీయ ఫంక్షన్ హాల్ లో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సదస్సు

జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు ఆసక్తి మరియు అర్హత గల అభ్యర్థుల కోసం అవగాహన సదస్సు జరగనుందని సింగరేణి ఆర్జి వన్ అధికార ప్రతినిధి తెలిపారు.ఈ సదస్సు సెప్టెంబర్ 23వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు ఎన్టీపీసీ జ్యోతినగర్‌లోని కాకతీయ ఫంక్షన్ హాల్‌లో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరుగుతుంది. ఈ సందర్భంగా వివిధ బ్యాంకుల మేనేజర్లు పాల్గొని పరిమితి మేరకు రుణాల మంజూరుపై అభ్యర్థులకు వివరాలు తెలియజేయనున్నారు.

బ్యాంకు రుణాలు కావలసిన నిరుద్యోగ యువకులు, యువతులు మరియు మహిళలుప్రత్యేకించి వివిధ సంస్థల ద్వారా శిక్షణలు పొంది ధ్రువపత్రాలు పొందిన అభ్యర్థులు, అలాగే సింగరేణి సేవా సమితి ద్వారా వృత్తి శిక్షణలు నేర్చుకున్న వారుఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

ఆర్థిక స్తోమత లేని, పెట్టుబడులు పెట్టాలనుకునే నిరుద్యోగ యువతకు ఈ సదస్సు ఉపయుక్తంగా ఉండనుందని కూడా ఆయన పేర్కొన్నారు.

## సిట్టింగ్‌లు బెల్ట్ షాపులపై ఎక్సైజ్ సిఐకి ఫిర్యాదు

- నిబంధనలకు విరుద్ధంగా పర్మిట్ రూములు
- అంగన్వాడి కోడిగుడ్లు పర్మిట్ రూంలో ప్రత్యక్షం అవడం దారుణం
- వైన్ షాపులు సిండికేట్ గా ఏర్పడి బెల్ట్ షాపులకు అధిక ధరలకు మద్యం విక్రయం
- గ్రామాలలో ఏరులై పారుతున్న మద్యం సామాన్యుడి నడ్డి విరుస్తున్న బెల్ట్ షాపులు
- తక్షణమే లిక్కర్ మాఫియా పై చర్యలు తీసుకోవాలి.
- ఆల్ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ మెంబర్ కొలుగూరి సూర్య కిరణ్



కరీంనగర్/హుజురాబాద్/సెప్టెంబర్ 20/అక్షరం న్యూస్: హుజరాబాద్ మండలం వ్యాప్తంగా వైన్ షాపులు సిండికేట్ గా ఏర్పడి విచ్చలవిడిగా బెల్టు షాపులకు అధిక ధరలకు మద్యం విక్రయిస్తూ లిక్కర్ మాఫియా బరితెగించిందని ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ మెంబర్ కొలుగూరి సూర్యకిరణ్ ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అక్రమ సిట్టింగ్ లపై, బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని హుజురాబాద్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిఐ కి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ లోని మద్యం షాపులు సిండికేట్ గా ఏర్పడి బెల్ట్ షాపులను విచ్చలవిడిగా తమ కనుసైగలలో నడిపిస్తూ ఒక ప్రత్యేకమైన స్టిక్కర్ వేసి అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారని అదేవిధంగా ఎటువంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ నిబంధనలకు పూర్తి విరుద్ధంగా పర్మిట్ రూములలో సిట్టింగ్ ఏర్పాటు చేసి ఎటువంటి నాణ్యత ప్రమాణాలు లేని కల్తీ ఆహార పదార్థాలను విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల పర్మిట్ రూములలో అంగన్వాడి గుడ్లు విక్రయించడం విస్మయానికి గురిచేసిందని గ్రామాలలో మద్యం ఏరులై పారుతుందని 24 గంటలు గ్రామాలలో బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయించడం వల్ల యువత మద్యానికి బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తక్షణమే లిక్కర్ మాఫియా పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. ఇట్టి విషయమై ఉన్నతాధికారులకు సైతం ఫిర్యాదు చేస్తానని తప్పకుండా సదరు సిట్టింగ్ బెల్ట్ షాప్ లపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఈ విషయమై ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## గ్రేటర్ ఎక్సలెన్సీ అవార్డు అందుకున్న నాగా సీతా రాములు




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/20 సెప్టెంబర్/ అక్షరం న్యూస్: భద్రాద్రి జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు కు ప్రతిష్ఠాత్మక గ్రేటర్ ఎక్సలెన్సీ అవార్డు–2025 వరించింది. 3తరాల నుండి కాంగ్రెస్ పార్టీ నేపథ్యమున్న కుటుంబంలో జన్మించిన నాగా సీతారాములు 1989లోనే ఎన్.ఎస్.యు.ఐ ఖమ్మం జిల్లా జనరల్ సెక్రటరీగా తన రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన నాగా సీతారాములు యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్, ఓబీసీ జిల్లా కన్వీనర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, టీపీసీసీ సభ్యులు, వంటి పదవులు నిర్వర్తించి నేడు టీపీసీసీ జనరల్ సెక్రటరీగా, యాదవ విద్యావంతుల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, శ్రీ గోకుల కృష్ణ ట్రస్ట్ చైర్మన్, బీసీ సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీ గా సేవలందిస్తున్నారు. కోవిడ్ 19 సమయంలో లో తమ ఎన్ఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా ఎన్నో సేవలను అందించి, పార్టీలకు అతీతంగా ప్రజల మన్ననలు పొందారు. కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదుతో పాటు, పార్టీ పిలుపు మేరకు రచ్చబండ, గడప గడప ప్రోగ్రామ్స్ ద్వారా పార్టీ అధికారంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేశారు. 10 సంవత్సరాల బిఆర్ఎస్, బీజేపీ పాలనలో పార్టీ పిలుపు మేరకు పెట్రోల్, డిజిల్, నిత్యవసరాల వస్తువు ధరల పెరుగుదలపై ఎన్నో ధర్నాలు, నిరసనల చేసిన నాగా సీతారాములు రాహుల్ గాంధీతో పాటుగా భారత్ జోడో యాత్రలో భాగంగా మక్తల్ నుండి మహారాష్ట్ర శివాజీ టెంపుల్ వరకు 13 రోజులు 385 కిమీ, రేవంత్ రెడ్డి పాదయాత్ర, మల్లు భట్టి పాదయాత్రలో, సైకిల్ యాత్ర , ప్రజాస్వామ్య పరిరక్షణ యాత్రల్లో పాల్గొన్నారు. తన సామాజిక సేవల ద్వారా అందరివాడుగా ఉమ్మడి జిల్లా వాసులకు సుపరిచితుడిగా పేరు తెచ్చుకున్నారు. మరోవైపు కాంగ్రెస్ నాయకుడిగా ప్రజాసేవ చేస్తున్నాడు. ఎల్లలు దాటిన ఆయన సేవలను గుర్తించిన ఫిల్మ్ అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌టీపీసీ ఇండియా) సంస్థ నాగా సీతారాములు ను గ్రేటర్ ఎక్స్ లెన్సీ అవార్డుకు చైర్మన్ చైతన్య జంగా ఎంపిక చేశారు. శుక్రవారం హైదరాబాద్లోని కంట్రీ క్లబ్ లో జరిగిన కార్యక్రమంలో ఎఫ్‌టీపీసీ ఇండియా సంస్థ చైర్మన్ చైతన్య జంగా తోపాటు సెక్రెటరీ వీఎస్ వర్మ, మీడియా చైర్మన్ కిరణ్ బేజాడీ, డైరెక్టర్ చంద్రశేఖర్, కంట్రీ క్లబ్ అధినేత రాజీవ్ రెడ్డి, అనుప్రసాద్ ల చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. కాగా, ప్రతిష్ఠాత్మక గ్రేటర్ ఎక్స్ లెన్సీ అవార్డు అందుకున్న టీపీసీసీ జనరల్ సెక్రెటరీ నాగా సీతారాములు ను పలువురు రాజకీయ నాయకులు, కొత్తగూడెం పట్టణ ప్రముఖులు అభినందించారు.

## శ్రీ చైతన్య హైస్కూల్ గ్లోబల్ ఎడ్జ్ క్యాంపస్‌లో ముందస్తు ఘనంగా బతుకమ్మ సంబురాలు






జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 20 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్ గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని స్థానిక సంజయ్ గాంధీ నగర్ లో గల శ్రీ చైతన్య హై స్కూల్ గ్లోబల్ ఎడ్జ్ క్యాంపస్ లో బతుకమ్మ మరియు దసరా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల చైర్మన్ జోజి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం బతుకమ్మ పండుగ అని, పూలను దైవంగా భావించి బతుకమ్మగా పూజించడం తెలంగాణ యొక్క ప్రత్యేకత అని కొనియాడారు. తెలంగాణలో అత్యంత ఆనందంగా జరుపుకునే పండుగలలో బతుకమ్మ పండుగ ఒకటి అన్నారు.పలు రకరకాల పూలతో బతుకమ్మల అందంగా పేర్చారు. విద్యార్థులకు పాటలు పాడుతూ కోలాటంతో నృత్యాలు చేశారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను ఒక చోట చేర్చి ఆట పాటలతో అలంకరించారు అనంతరం విద్యార్థినులు మరియు ఉపాధ్యాయినిలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి,ఉయ్యాల పాటలతో బతుకమ్మలను వైభవంగా ఆడారు. తద్వారా పాఠశాల ప్రాంగణమంతా పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ రవివర్మ గారు, అకాడమిక్ కోఆర్డినేటర్ శ్రావణి గారు, ఏఓ సందీప్ మరియు విద్యార్థిని, విద్యార్థులు మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సింగరేణి యువ అధికారి నేత్రాలు సజీవం..!

- • ఆత్మహత్య చేసుకున్న సీనియర్ సర్దార్ పవన్ కుమార్
- నేత్రదానంపై అవగాహన కల్పించిన తోటి అధికారి
- విషాదంలో కూడా కొడుకు నేత్రాలను దానం చేసిన తల్లిదండ్రులు



జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 20 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్ అకాల మరణం చెందిన యువ సింగరేణి అధికారి కళ్ళు మాత్రం.. సజీవంగా ఈ లోకాన్ని చూస్తూనే ఉన్నాయి. బిడ్డను కోల్పోయిన దుఃఖంలో కూడా మరో ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించడానికి తల్లిదండ్రులు కొడుకు కార్నియాలను దానం చేసి పలువురికి స్ఫూర్తిగా నిలిచారు. మహబూబ్ నగర్ జిల్లా మల్యాల ప్రాంతానికి చెందిన తపట్ల పవన్ కుమార్ (28), సింగరేణి సంస్థలో ఉద్యోగ రీత్యా గోదావరిఖనిలోని యైటింక్లైన్ కాలనీలో ఉంటున్నాడు. సింగరేణి సంస్థ ఏఎల్పీ గనిలో సీనియర్ మైనింగ్ సర్దార్ గా పని చేస్తున్నాడు. శుక్రవారం రాత్రి ఇంట్లో ఆత్మహత్య చేసుకోగా, పోస్ట్ మార్టం కోసం గోదావరిఖని జీజీహెచ్ ఆస్పత్రికి తరలించారు. పవన్ కుమార్ నేత్రాలను దానం చేస్తే, ఇద్దరు అంధులకు కంటి చూపు వస్తుందని ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సూచించగా, మృతుని తల్లిదండ్రులకు తోటి ఓవర్మెన్ అధికారి జెట్టి ప్రశాంత్ అవగాహన కల్పించారు. తొలుత నిరాకరించినప్పటికీ, తల్లిదండ్రులను ఒకవైపు ఓదార్చుతూనే, మరోవైపు పవన్ కుమార్ కళ్ళు బతికించడానికి నేత్రదానం గొప్ప దానమని వాళ్లను ఒప్పించారు. విషాదంలో కూడా కొడుకు కార్నియాలను దానం చేయడానికి తల్లిదండ్రులు ముందుకు వచ్చారు. దీంతో మృతుని కార్నియాలను ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సేకరించి, హైదరాబాదుకు తరలించారు. కన్నకొడుకును కోల్పోయిన దుఃఖంలో కొడుకు కార్నియాలను దానం చేసి ఇద్దరికి చూపును ప్రసాదించిన తల్లిదండులు, సోదరుడు చరణ్, సహకరించిన మృతుని బాబాయ్ శివతోపాటు నేత్రదానంకు తల్లిదండ్రులను ఒప్పించిన ఓవర్మెన్ అధికారి ప్రశాంత్ ను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి వాసు, జిల్లా గౌరవ అధ్యక్షుడు లగిశెట్టి చంద్రమౌళి తదితరులు అభినందించారు. పవన్ కుమార్ అకాల మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.

## ఎలుకల మందు తాగి గృహిణి ఆత్మహత్య



మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 20/అక్షరం న్యూస్ :- ఎలుకల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో చోటు చేసుకుంది. కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి.గూడూరు మండలం పడమటి తండాకు చెందిన తేజావత్ ఈర్య చిన్న కూతురు అయిన తేజావత్ లైలా ను 2021 సం॥లో గిర్ని తండా కు చెందిన బానోత్ వినోద్ కు ఇచ్చి పెళ్లి చేసారు. వారికి ఒక బాబు అశ్విన్ తేజ్, 2 సం॥లు బాబు ఉన్నాడు.గత కొంతకాలం గా లైలా ను అదనపు వరకట్నం తెమ్మని ఆమె భర్త వినోద్,అత్త బానోత్ కమిలి,వినోద్ వాళ్ళ తాత బానోత్ రామకోటి వేదిస్తుండగానూ నెల 13 న లైలా ఎలుకల మందును మాజా కూల్ డ్రింక్ లో కలుపుకొని త్రాగి ఎవరికీ చెప్పకుండా ఉంది ఈ నెల 14 రోజున కడుపు నొప్పి వస్తుంటే తన భర్త వినోద్ కు ఫోన్ చేసి చెప్పగా అతను వచ్చి ఆమెను వెంటనే మహబూబాబాద్ లోని ఏరియా ఆసుపత్రి కి తరలించగా,మెరుగైన చికిత్స గురించి మహబూబాబాద్ ధరణి ప్రైవేటు ఆసుపత్రి కి తరలించగా,అక్కడ డాక్టర్ లు సీరియస్ ఉంది అని చెప్పగా ఈ నెల 19. రోజున రాత్రి 09.00 గంటల సమయంలో మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్, కు తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపోయింది. అని తన తండ్రి తేజావత్ ఈర్య ఇచ్చిన పిర్యాదు మేరకు వినోద్, కమిలి, రామకోటి లపై కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ మురళీధర్ రాజ్ తెలిపారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు సైతం పదివేల రూపాయల పండుగ అడ్వాన్స్ ఇవ్వాలి

- లక్ష రూపాయల జీతం పొందే కార్మికులకు 25వేల అడ్వాన్స్ ఇస్తూ కాంట్రాక్ట్ కార్మికులకు మొండి చేయి చూపడం సరైనది కాదులి
- కాంట్రాక్ట్ కార్మికులకు పండుగ లేదా? వాళ్లు సంస్థలో భాగం కాదా?
- ...రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్



జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ సింగరేణి యాజమాన్యం పర్మినెంట్ కార్మికులకు దసరా అడ్వాన్స్ 25 వేల రూపాయలు ఇవ్వడానికి సర్క్యులర్ జారీ చేసింది. కాంట్రాక్ట్ కార్మికులకు మాత్రం మొండి చేయి చూపింది అని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి తోకల రమేష్ విమర్శించారు. లక్షలు జీతం పొందుతున్న పర్మినెంట్ కార్మికులకు 25వేల రూపాయలు పండగ అడ్వాన్స్ ఇస్తూ కాంట్రాక్ట్ కార్మికులకు మొండి చేయి చూపడం సరైనది కాదు. పర్మినెంట్ కార్మికులకు ఇవ్వడంలో మేము వ్యతిరేకం కాదు వారికి కూడా 50 వేల రూపాయల పండుగ అడ్వాన్స్ చెల్లించాలి. కాంట్రాక్ట్ కార్మికులకు పదివేల రూపాయల పండుగ అడ్వాన్స్ చెల్లించి ప్రతినెల కొంత మొత్తాన్ని కటింగ్ చేసుకోవాలని తింగవేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తున్నాం. కాంట్రాక్ట్ కార్మికులు కూడా సింగరేణి సంస్థ లో భాగమేనని యాజమాన్యం గుర్తించాలి. వారితో మాకు సంబంధం లేదన్నట్టుగా యాజమాన్యం వ్యవహరించడం పట్ల తీవ్ర అభ్యంతరాన్ని నిరసనను వ్యక్తం చేస్తున్నాము. సింగరేణిలో పర్మనెంట్ గుర్తింపు సంఘం గా ఉన్న ఏఐటీయూసీ కాంట్రాక్ట్ కార్మికులకు అడ్వాన్స్ ఇప్పించడంలో పల్లెత్తు మాట కూడా మాట్లాడకపోవడం పట్ల అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తున్నాము. ప్రతి ఏటా పర్మినెంట్ కార్మికులతో పాటు శ్రమించి సమస్త అభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను విస్మరించడం సరికాదని, వారికి కూడా పండుగ ఉంటుందని గమనించి వారికి సైతం పదివేల రూపాయల దసరా అడ్వాన్స్ని చెల్లించే విధంగా చైర్మన్ గారు బలరాం నాయక్ , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆ దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అని తోకల రమేష్ అన్నారు.

## నిఫా రాష్ట్ర అవార్డుకు చందనగిరి ప్రమీల ఎంపిక



జ్యోతి నగర్ ఎన్టిపిసి, సెప్టెంబర్ 20: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరం ఆఫ్ ఆర్టిస్ట్స్ %d% యాక్టివిస్ట్స్ 2025 తెలంగాణ రాష్ట్ర అవార్డుకు పెద్దపల్లి జిల్లా ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీకి చెందిన సమతా ఫౌండేషన్, సమతా గ్రంథాలయ నిర్వాహ కురాలు చందనగిరి ప్రమీల ఎంపికయ్యారు. చందనగిరి ప్రమీల తెలంగాణలోని రామగుండం కేంద్రంగా సమతా గ్రంథాలయం ద్వారా విద్యార్థుల్లో, యువతలో పుస్తక పఠనంతోపాటు, సమతా ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సామాజిక సేవలకు ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు నిఫా ఫౌండర్ చైర్మన్ ప్రీత్పాల్ సింగ్ పన్ను శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలిపారు. ఈ అవార్డును సెప్టెంబర్ 21న దేశ రాజధాని న్యూఢిల్లీలోని భారత్ మండపంలో అందుకోనున్నారు. ప్రమీల చేస్తున్న నిస్వార్థ సేవలకు అవార్డుకు ఎంపిక చేసినందుకు పలువురు ప్రజాసంఘాల నాయకులు, సమతా సైనిక దళ్, సమత ఫౌండేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609